## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం



Save Farmers

JANASAMUDRAM.COM



సంపుటి:04 | సంచిక:305 | శనివారం జూన్ 06, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- 'ఆత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు



దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'ఆత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళ్ల పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు.

పేజి 2లో ▶

# పాలమూరు-రంగారెడ్డి పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం:

## సీఎం రేవంత్‌రెడ్డి



- పాలమూరు-రంగారెడ్డి పనులపై సీఎం సమీక్ష
- కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- కమీషన్ల పేరిట వేల కోట్లు దోపిడీ ఆరోపణ
- ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్య
- ప్రాజెక్టులకు రూ.22 వేల కోట్లు ఖర్చు
- భూసేకరణ వేగవంతం చేస్తామని హామీ
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వెల్లడి

కరివెన: బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నా.

2లో

## మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?: కేజ్రీవాల్

- పేపర్ లీక్‌లపై కేజ్రీవాల్ విమర్శలు
- భాజపా పాలిత రాష్ట్రాలపై ప్రశ్నలు
- ఆప్ పాలనలో లీక్‌లు లేవని వ్యాఖ్య
- సీబీఎస్ఈ కాంట్రాక్ట్‌పై ఆరోపణలు
- విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన
- యువత నిరసనలకు పిలుపు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్
- పేపర్ లీక్‌ల అరికట్టాలని విజ్ఞప్తి



2లో

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం



2లో

## కోహెడలో ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన

- సీఎం రేవంత్‌రెడ్డి శనివారం పర్యటన
- 239 ఎకరాలు మార్కెట్ కోసం కేటాయింపు
- అంతర్జాతీయ సదుపాయాలతో మార్కెట్ నిర్మాణం
- ఎరువుల కొరతపై మంత్రి వ్యాఖ్యలు
- దిగుమతి సుంకాల తగ్గింపుపై ఆందోళన
- రైతులకు నష్టం జరుగుతోందని విమర్శ
- రైతుల ఖాతాల్లో రూ.లక్ష కోట్లు జమ



2లో

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## ప్రజాప్రతినిధులతో కలసి రామ్మోహన్ సైకిల్ ర్యాలీ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైనది పర్యావరణ మన్నారు. పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి సైకిల్ ర్యాలీలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ... పర్యావరణ ప్రభావం మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం మీద ఉంటుందన్నారు. చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రధాని మోదీ గత 12 సంవత్సరాలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేస్తున్నారని కేంద్ర మంత్రి అన్నారు. ప్రధానిని ఆదర్శంగా తీసుకొని దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్ కొనసాగుతోందన్నారు. మోదీ చేపట్టిన స్వచ్ఛభారత్‌ను ఆదర్శంగా తీసుకుని సీఎం చంద్రబాబు స్వచ్ఛఆంధ్రా కార్యక్రమం చేపట్టారని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పిల్లలకు కూడా అలవాటు చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. పేజి 2లో ▶

## మంజీరా నదిలో స్నానానికి దిగి ముగ్గురి మృతి



బాన్సువాడ గ్రామీణం: కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగిన నలుగురు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. పేజి 2లో ▶

## మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు: ఏపీ అధికారులు



2లో

# 2.5కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడమే లక్ష్యం:

## డిప్యూటీ సీఎం పవన్



విజయవాడ: ఈ నెల 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2.5కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రతి సీడ్ బాల్‌కు ఒక చెట్టును సృష్టించగలిగే శక్తి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా మూలపాడు బటర్‌ఫ్లై పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సీడ్‌బాల్స్ తయారు చేశారు. "ప్రతి చెట్టు వాతావరణ మార్పుల ప్రభావం నుంచి భూమిని కాపాడుతుంది. సీడ్ బాల్స్‌ను అడవులు, కొండ ప్రాంతాలు, నదీ తీరాల్లో వెదజల్లే ఏర్పాటు చేస్తున్నాం. మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్ సాయంతో సీడ్ బాల్స్‌ను జల్లుతాం. మొక్కల సంరక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలి. నాటడమే కాదు.. వాటిని సంరక్షించడం కూడా కీలకమే" అని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యత

### విజయవాడలో సైకిల్ తొక్కిన హోంమంత్రి


- పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ
- హోం మంత్రి అనిత సైకిల్ ప్రయాణం
- ప్రతి శుక్రవారం నో వెహికల్ డే
- సైకిల్‌తో ఆరోగ్యం, పర్యావరణ రక్షణ
- పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలి
- ప్రజలందరూ సైకిల్ వాడాలి
- కాన్వాయ్ వాహనాల తగ్గింపు
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రపంచ పర్యావరణ దినోత్సవం, నో వెహికల్ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సహా ప్రజా ప్రతినిధులు సైకిల్ తొక్కారు. అలానే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలో తన నివాసం నుంచి ఆటోనగర్ ఫైర్ స్టేషన్ వరకు సైకిల్ తొక్కారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రోజూ ఓ గంట పాటు సైకిల్ తొక్కడం వల్ల ఓవైపు ఆరోగ్యం, మరోవైపు పర్యావరణం బాగుపడతాయని తెలిపారు. ప్రధాని పొదుపు మంత్రంలో భాగంగా సీఎం చంద్రబాబు,

పేజి 2లో ▶

# సంపాదకీయం

## స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా... ఏపీఈఎంసీఎల్ సుస్థిర అడుగులు




అభివృద్ధి అంటే కేవలం రహదారులు, పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదు... పర్యావరణాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో సుస్థిర అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఆ అభివృద్ధిలో పరిశ్రమలది కూడా కీలక పాత్ర. అందుకే చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహిస్తూ పెట్టుబడుల దిశగా పలు పరిశ్రమలను ఆహ్వానిస్తున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత విధానాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయి. వారిరువురి ఆధ్వర్యంలో ఎన్నో పరిశ్రమలు మన రాష్ట్రంలోకి వచ్చి, అటు అభివృద్ధికీ ఇటు ఉపాధి కల్పనకూ దోహదం చేస్తున్నాయి.

అయితే, ఆ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను సమర్థంగా నిర్వహించడమన్నది సవాళ్లతో కూడుకున్న పని. ఆ వ్యర్థాలను ఇష్టానుసారంగా నదుల్లో వదిలేయడం, నేలపైన పారబోయడం వల్ల పర్యావరణానికి జరిగే హాని అంతా ఇంతా కాదు. ఆ దుష్ప్రభావాలను మనమే అనుభవించాల్సి ఉంటుంది. అందుకే పారిశ్రామిక వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఈఎంసీఎల్)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. పారిశ్రామిక, హానికర వ్యర్థాలను సేకరించి, సురక్షితంగా నిర్వహణ ప్లాంట్లకు తరలించేలా చూడటమే ఈ కార్పొరేషన్ ప్రాథమిక విధి.

గత ఆర్థిక సంవత్సరంలో 6.32లక్షల టన్నుల ప్రమాదకర వ్యర్థాలను డంపింగ్ యార్డులు, రీసైక్లింగ్ యూనిట్లు, సిమెంట్ పరిశ్రమలకు కో--ప్రాసెసింగ్ కోసం తరలించడం విశేషం. అదేవిధంగా 21.05 లక్షల కిలోలీటర్ల ద్రవ వ్యర్థాలను శుద్ధి కేంద్రాలకు పంపగా, 1.02 కోట్ల టన్నుల ఫ్లై యాష్‌ను ఇటుక తయారీ, సిమెంట్ పరిశ్రమల్లో వినియోగించేలా సమన్వయం చేసింది ఏపీఈఎంసీఎల్. అలాగే 43.61 లక్షల కిలోలీటర్ల శుద్ధి చేసిన వ్యర్థ జలాలను ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి సముద్రంలోకి వదిలింది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కావు... పర్యావరణ పరిరక్షణలో రాష్ట్రం తీసుకుంటున్న బాధ్యతాయుత చర్యలకు నిదర్శనం. గతంలో నియంత్రణ లేకుండా పారబోసిన పారిశ్రామిక వ్యర్థాలపై ఇప్పుడు డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు అమల్లోకి రావడం పెద్ద మార్పు. ఏపీఈఎంసీఎల్ అభివృద్ధి చేసిన ఏపీ ఆన్‌లైన్ వేస్ట్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ ద్వారా వ్యర్థాల సేకరణ నుంచి ప్రాసెసింగ్ ప్లాంట్లకు తరలించే వరకు ప్రతి దశను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. వ్యర్థాలను తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయడం ద్వారా అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్ట పడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర విజన్--2047కు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తోంది ఏపీఈఎంసీఎల్. పర్యావరణ పరిరక్షణను అభివృద్ధితో సమన్వయం చేస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఏపీఈఎంసీఎల్ ఒక బలమైన వేదికగా నిలుస్తోంది. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించడమే అందుకు నిదర్శనం. అందుకే 'వేస్ట్ టు వెల్త్' భావనతో వ్యర్థాలను వనరులుగా మార్చే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది.

వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నీటి వనరుల్లోకి వదిలేలా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన పటిష్ఠ ఏర్పాట్లలో కీలకమైంది మెరైన్ అవుట్ ఫాల్ ప్రక్రియ. అంటే పరిశ్రమల్లోని ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వ్యర్థ జలాలను శుద్ధి చేశాక నదులు, సముద్రాల్లోకి వదిలేయడం. అందుకోసం ఏపీఈఎంసీఎల్ మెరైన్ అవుట్ ఫాల్ యాప్‌ను రూపొందించింది. ఫార్మా, ఇతర రసాయన వ్యర్థాలను విడుదల చేసే పరిశ్రమలు... వ్యర్థ జలాల నమూనాలను సేకరించడానికీ, వాటి ఫలితాలను తెలుసుకోవడానికీ, ఆ జలాలను నదులు, సముద్రాల్లో వదలడానికి ఈ యాప్ ద్వారానే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని సంప్రదిస్తాయి. ఎంతో పారదర్శంగా జరిగే ఈ ప్రక్రియకు కావాల్సిన సాంకేతికతను అందించి అటు పరిశ్రమలకూ, ఇటు పర్యావరణానికి ఏపీఈఎంసీఎల్ తన వంతు కృషి చేస్తోంది. అంతేకాదు, ఈ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కొన్ని పరిశ్రమలకు వ్యర్థ జలాలను శుద్ధి చేసే ప్లాంట్లు ఉన్నాయి. అలా లేని వాటికోసం ప్రైవేటుగా నిర్మించిన కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. అయినా ఏపీఈఎంసీఎల్ ఔత్సాహిక పరిశ్రమల కోసం సొంతంగా ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించే దిశగా ప్రణాళికలు వేసుకుంది.

నిర్వహణ పరంగా పరిశ్రమలు కావచ్చు, కాలుష్య నిబంధనల మానిటరింగ్ విషయంలో ప్రభుత్వం కావచ్చు... ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, దాని ఫలితం ఎందరో సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడమే. అందుకు ఉదాహరణే గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ ఘటన. దానివల్ల ఎందరో అమాయకులు బలయ్యారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని ఏపీఈఎంసీఎల్ నిరంతరం శ్రమిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ కార్పొరేషన్‌కు అండగా ఉంటూ పరిశ్రమలకు ఊతమిస్తున్నారు. కాబట్టే ఆయా పరిశ్రమల యజమానులు మెరుగ్గా తమదైన రంగంలో రాణించగలుగుతున్నారు. పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ... ఈ మూడు పరస్పర విరుద్ధాలు కావని, సమన్వయంతో ముందుకు తీసుకెళ్లవచ్చని చంద్రబాబు ప్రభుత్వం మరోసారి నిరూపిస్తోంది. పరిశ్రమలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణలో కఠిన ప్రమాణాలు అమలుచేయడం సమతుల అభివృద్ధికి సంకేతం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదీ. ప్రభుత్వం రూపొందిస్తున్న హరిత విధానాలకు ప్రజల భాగస్వామ్యం కూడా తోడైతేనే స్వచ్ఛమైన, సుస్థిరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుంది. సాంకేతికత, పారదర్శకత, పర్యావరణ బాధ్యత... ఈ మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఏపీఈఎంసీఎల్ రాష్ట్రానికి ఒక గ్రీన్ గ్రోత్ మోడల్‌గా నిలుస్తోంది.

# కోహెడలో ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కోహెడలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి శనివారం సాయంత్రం 5గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రైతుల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పారు. మార్కెట్ కోసం 239 ఎకరాలు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు.

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఎరువుల కొరత వచ్చింది. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వ్యవసాయరంగంలో కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఇటీవల కేంద్రప్రభుత్వం పత్తి, పామాయిల్ దిగుమతిపై సుంకాలు తగ్గించింది. దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల మనదేశంలోని రైతులకు నష్టం కలుగుతోంది. పామాయిల్, పత్తి తక్కువ ధరకు వస్తున్నాయని వ్యాపారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. డీజిల్ సరఫరాల సరిగా లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.లక్ష కోట్లు జమ చేసింది" అని మంత్రి తెలిపారు.

# దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అలజడులు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని

ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

మొదటిపేజీ తరువాయి

**పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి**

**కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటిని మంత్రి పొన్నం**

ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎ÷-లాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపా÷-టం÷-మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో స్నానానికి దిగి ముగ్గురి మృతి

మొదటిపేజీ తరువాయి

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం మంగల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బాన్సువాడ మండలం బుడిమి శివారులోని మంజీరా నది వద్ద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చారు. వీరిలో భానుప్రసాద్, అనిత (40), పావని (14), శివాని (13) నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో నదిలో నలుగురూ గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టి భానుప్రసాద్‌ను రక్షించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు: ఏపీ అధికారులు

మొదటిపేజీ తరువాయి



అమరావతి: మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామని ఏపీ ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. డీఎస్సీ ప్రక్రియలో నియమ, నిబంధలన్నీ పాటించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్టికల్ రిజర్వేషన్ విధానాన్ని క్రమపద్ధతిలో అమలు చేశామని తెలిపారు. ఏ కేటగిరీకి ఆ కేటగిరీలోనే పోస్టులు ఇచ్చామని, మెరిట్‌లిస్ట్ ప్రకారమే నియామకాలు జరిగాయని చెప్పారు. వివిధ విభాగాల్లో పోస్టుల భర్తీకి స్థిరమైన రోస్టర్ పాయింట్ లేదన్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం వల్లే విమర్శలు వస్తున్నాయని చెప్పారు.

"జీవో 77పై అనేక విమర్శలు వచ్చాయి. డీఎస్సీపై ఇటీవల అన్ని వివరాలతో ప్రకటన కూడా ఇచ్చాం. డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల గురించి అందరూ తెలుసుకోవాలి. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏ పోస్టు ఎవరికో చెప్పేవారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కొన్ని మార్పులు వచ్చాయి. ఎంపికైనవారు సరిగానే సెలక్ట్ అయ్యారా? లేదా? అనేదే చూడాలి. హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిపై సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఎవరికైనా అసంతృప్తి ఉంటే ఉద్యోగం ఎందుకు రాలేదో స్పష్టంగా తెలుసుకోవాలి. స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాపై రోస్టర్ పాయింట్లు ఉంటాయి. స్పోర్ట్స్ కోటాలో గతంలో సెపరేట్ పాయింట్ ఉండేది.. ఇప్పుడు లేదు. ముందుగానే నోటిపై చేసే పద్ధతి కూడా లేదు. ఎవరు ఏ కేటగిరీ నుంచి వచ్చారో అందులోనే పోస్టు భర్తీ చేస్తాం. కాల్ లెటర్ వచ్చినా సెలెక్ట్ కాకపోయేందుకు కారణాలు ఉంటాయి. వచ్చింది వెరిఫికేషన్ కాల్ లెటర్ మాత్రమే. ఎవరైనా రెండు, మూడు చోట్ల ఎంపికైనా ఒక్కచోటే తీసుకుంటారు. ఉద్యోగం ఇచ్చే విషయంలో ఒక్క తప్పు కూడా జరగలేదు" అని అధికారులు వివరించారు.

# పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశా నిర్దేశర మేరకు ప్రతి శుక్రవారం నో వెహికల్ డే పాటిస్తున్నామని ఆమె వెల్లడించారు. 'సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు మంత్రులందరం కాన్వాయ్ వెహికల్‌లను తగ్గించాం. అవకాశం ఉంటే పోలీసులంతా ఒకే వెహికల్లో వెళ్లే యోచన కూడా చేస్తాం. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. అందుకే ప్రజా ప్రతినిధులంతా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సైకిళ్లు తొక్కుతున్నాం' అని ఆమె తెలిపారు. పెట్రోల్, డీజిల్, బంగారం లాంటివి కొనుగోలు తగ్గించడం వల్ల విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. డాలర్‌తో రూపాయి విలువ తగ్గుతుంది. ఈ విషయాలను ప్రజలందరూ గమనించి పెట్రోల్, డీజిల్ వాడకాలు తగ్గించాలి. సైకిల్ తొక్కాలి అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి' అని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లాలో ఈరోజు 15 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. కాలుష్య నివారణ, ఇంధన పొదుపు చర్యల్లో భాగంగానే సీఎం చంద్రబాబు సైకిల్ తొక్కాలని పిలుపునిచ్చారని రామ్మోహన్ తెలిపారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఇటీవల 24 లక్షల మంది హైబ్రిడ్ విధానంలో పాల్గొని మహానాడు విజయవంతం చేయడం ఇంధన పొదుపు చర్యలకు ఒక అద్భుతమైన మోడల్ అని చెప్పుకొచ్చారు. ఎ÷-లాస్టిక్ రహిత ఆంధ్రాగా మారుద్దామన్నారు. ప్లాస్టిక్ మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 59 పాఠశాలలను నెట్ జీరో స్కూల్స్‌గా తీర్చిదిద్ది.. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించామన్నారు. శ్రీకాకుళం పట్టణంలో రూ.కోటి వ్యయంతో ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ బోర్డును కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సైకిల్ తొక్కడమనేది ఇంధన పొదుపు మాత్రమే కాదన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సైకిల్ తొక్కాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?: కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి

దేశంలో తరచూ తలెత్తుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాల పై ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీక్ వెనుక బిలియన్ల విలువ చేసే వ్యాపారాలు నడుస్తున్నాయని.. ఇందులో చాలా పెద్ద వ్యక్తుల హస్తం ఉందని ఆరోపించారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ప్రతి మూడేళ్లకు ఒకసారి పేపర్ లీక్‌లు ఎందుకు అవుతున్నాయని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లైనా ఒక్క లీక్ కూడా జరగలేదన్నారు. తమ పార్టీ దిల్లీలో అధికారంలో ఉన్న పదేళ్లపాటు అక్కడ కూడా ఎటువంటి లీక్‌లు చోటుచేసుకోలేదని తెలిపారు. భాజపా అధికారంలోకి రాగానే ఈ లీక్‌లు మొదలయ్యాయని ఆక్షేపించారు.

పరీక్షల్లో అవకతవకల నేపథ్యంలో గతంలో తెలంగాణలో బ్యాన్ చేసిన కోఎంప్ట్ ( గ్లోబరీనా) కంపెనీకే కేంద్రం సీబీఎస్ఈ 12వ తరగతి ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానాన్ని కాంట్రాక్ట్ ఇచ్చిందని కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆ కంపెనీ తెలంగాణలో సృష్టించిన సమస్యల వల్ల 20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అటువంటి కంపెనీకి ఇంత పెద్ద సీబీఎస్ఈ కాంట్రాక్ట్‌ను ఇవ్వడం వెనుక ఏదో కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు.

ఇటువంటి అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలని దేశ యువతకు కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను అరికట్టడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకునేలా విద్యార్థులు, పౌరులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానంత వరకు ఈ సమస్య కొనసాగుతూనే ఉంటుందన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసం ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. నీట్, సీబీఎస్ఈ పేపర్ వివాదాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పాలమూరు-రంగారెడ్డి పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం:

మొదటిపేజీ తరువాయి

మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం.

అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు

కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్(ఖజ=)ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారు?

### నాపై కోపంతో ఆ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు

మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారు.

### బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు

జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. భూసేకరణకు రూపాయి ఎక్కువైనా ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తాం. జిల్లాలో ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. తక్కువ భూసేకరణతో ఎక్కువ నీళ్లు నిల్వ చేసుకునే ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తాం. కర్ణాటకతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల కోసం అధ్యయనం చేస్తున్నాం. పనులకు అడ్డుపడకుండా ఉండాలని బీఆర్ఎస్ నేతలను కోరుతున్నా. ఆ పార్టీ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల లాంటివారు. బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు గతమే ఉంది.. భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టయినా మొదలుపెట్టి పూర్తి చేసిందా చెప్పాలి. ప్రాణహిత-చేవెళ్ల పేరు, ఊరు మార్చి దోపిడీ చేయడమే కేసీఆర్‌కు తెలుసు. ఆయన సొంతంగా మొదలుపెట్టిన ప్రాజెక్టు ఒక్కటీ రాష్ట్రంలో లేదు. కాళేశ్వరం కూలిన తర్వాత చుక్క నీళ్లు తీసుకోకుండా ఎక్కువ వరి ఉత్పత్తి చేశాం"అని రేవంత్ అన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఆయా, ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**●మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ**

**ఎల్కతుర్తి, జూన్ 5 (జనసముద్రం):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఎంపీపీఎస్ బీసీ కాలనీ ఎల్కతుర్తి, ఎంపీపీఎస్ దండేపల్లి పాఠశాలల్లో గౌరవ వేతనం ప్రాతిపదికన ఆయా, ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టులకు కేవలం మహిళలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.ఇన్స్ట్రక్టర్‌గా పనిచేయుటకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత ఉండాలి.పూర్వ ప్రాథమిక శిక్షణ లేదా ప్రాథమిక విద్య కోర్సు శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఇన్స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000 గౌరవ వేతనం అందజేయబడుతుంది.ఆయాగా పనిచేయుటకు కనీసం ఏడవ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. ఆయా పోస్టుకు నెలకు రూ.6,000 గౌరవ వేతనం



చదువుల సత్యనారాయణ

చెల్లించబడుతుంది.అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుంది. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాళ్లకు జూన్ 8వ తేదీలోగా సమర్పించవలసిందిగా సూచించారు.

**ఎంపిక విధానం**

అభ్యర్థుల ఎంపికలో స్థానికతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.మొదట సంబంధిత నివాస ప్రాంతం, అనంతరం గ్రామపంచాయతీ పరిధి, ఆ తర్వాత మండలం, జిల్లా ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు**

ఎంపీపీఎస్ బీసీ కాలనీ ఎల్కతుర్తి ప్రధానోపాధ్యాయురాలు విజయ -- 8985167927
ఎంపీపీఎస్ దండేపల్లి ప్రధానోపాధ్యాయురాలు అరవింద -- 9440051218.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహణ

**●పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ సంపత్**

**ఎల్కతుర్తి జూన్ 5(జనసముద్రం)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ హాజరై గ్రామ ప్రజలకు పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలని సూచించారు.పంట కోతల అనంతరం వరిగడ్డి వ్యర్థాలను కాల్చవద్దని హెచ్చరించారు. ఇలా చేయడం వల్ల వాయు కాలుష్యం పెరిగి ప్రాణనష్టం, ఆస్తి నష్టం



సంభవించే ప్రమాదం ఉందన్నారు.పంజాబ్ రాష్ట్రంలో కనిపిస్తున్నట్లుగా క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే చెట్లు కాలిపోవడం, జంతువులు, పక్షులు మరణించడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు.గ్రామసభలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి మూడు ముఖ్యమైన తీర్మానాలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదు, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి, గుడి మరియు పాఠశాలల పరిసరాల్లో 100 మీటర్ల దూరంలో పొగాకు ఉత్పత్తులు, మద్యం విక్రయించరాదని తీర్మానించారు. ఈ నిర్ణయాలను అతిక్రమించిన వారిపై భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామసభ హెచ్చరించింది.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేశారు. ఎలా బోయిన రవికి రూ.31,500, చిర్రా రాజుకు రూ.27,000, అల్గోజు పుష్పనీలా కు రూ.21,000, దుగ్యాల సంపత్‌రావుకు రూ.20,000 చెక్కులు అందజేశారు. ఇంకా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరపు సందీప్, వార్డ్ సభ్యులు జన్ను ప్రసన్న, ఎండి పాషా, కటుకూరి బాబు, గడ్డం రాజమౌళి, ఎలా బోయిన రమేష్, చిర్రా సంధ్య, ఎలా బోయిన సునీత, కట్కూరి సుమలత, ఆదర్శ రైతు వర్ధిల్లి అన్నారావు, ఆశా వర్కర్లు జూపాకలత, చిర్రా సుకన్యతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా 'ఉత్తమ పాత్రికేయ పురస్కారప్రధానంజర్నలిస్ట్ బాశెట్టి హరీష్‌కు ఉత్తమ పాత్రికేయ పురస్కారం

**జన సముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి జూన్ 5:** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికారంగం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా నిలుస్తోందని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో వార్షిక 'ఉత్తమ పాత్రికేయ పురస్కార' ప్రదానోత్సవం శుక్రవారం శ్రీకాళహస్తిలోని గంగా సదన్‌లో అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వప్రధాన సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీమతి ఉమ వెన్నం, ప్రముఖ



జర్నలిస్ట్ బాశెట్టి హరీష్ కు 'ఉత్తమ పాత్రికేయ పురస్కారాన్ని' అందజేసి ఘనంగా సత్కరించారు.

**సత్యనిష్ఠతో కూడిన జర్నలిజం అభినందనీయం**

ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలోని అన్యాయాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం కలం యోధులుగా పోరాడే పాత్రికేయుల సేవలు అమూల్యమైనవన్నారు. సత్యనిష్ఠ, ధైర్యం, నిబద్ధతలతో విధి నిర్వహణ చేస్తూ, సమాజ చైతన్యానికి తోడ్పడుతున్న జర్నలిస్టులను గౌరవించుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు.

**పురస్కార గ్రహీతలకు అభినందనలు**

దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే పాత్రికేయుల బాధ్యత ఎంతో కీలకమైందని అన్నారు. అవార్డు అందుకున్న బాశెట్టి హరీష్‌తో పాటు, ప్రతి ఏటా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకులు నాంపల్లి శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, భాషాభిమానులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హైటెక్స్‌లో ఘనంగా 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శన ప్రారంభోత్సవం

**●జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రులు కోమటిరెడ్డి,తుమ్మల,భువనగిరి ఎమ్మెల్యే కుంభం,ఎంపీ చామల**

**●భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ చేనేత కుటుంబాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తాం**

**●హైదరాబాద్ నగర ప్రజలు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలి**

**●ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి**




**భువనగిరి ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వంలో హైదరాబాద్ హైటెక్స్ హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి (థ్రెడ్ పోచంపల్లి) చేనేత ప్రదర్శన మరియు విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్,గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని చేనేత కుటుంబాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని ,హైదరాబాద్ నగర ప్రజలు,చేనేత ప్రియులు జూన్ 5 నుండి జూన్ 7 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి,వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చైర్మన్ వెంకటరమణ ,పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, ప్రజాప్రతినిధులు, చేనేత జౌళి శాఖ,ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు,నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,ఇంటర్ కాలేజీలో విద్యార్థులను చేర్పించాలి

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న 30వ వార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి: భువనగిరి పట్టణం స్వర్ణగిరి టెంపుల్ దగ్గర్లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ మరియు ఇంటర్ మీడియట్ కాలేజీలో విద్యార్థులను చేర్పించాలని 30వ వార్డు పహడినగర్ లో కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటికి అధ్యాపకులతో కలసి ప్రచారం చేయడం జరిగింది.ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో మరియు కాలేజీలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు ఉన్నాయని వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు పెడుతుందని వారు అన్నారు.ఇట్టి అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు బీ.సీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.రాష్ట్ర



ప్రభుత్వం పేద విద్యార్థులకు అండదండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా వారు ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణులైన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల కోసం ఉపాధ్యాయుల ప్రత్యేక ప్రచారం

**●ఇంటింటికీ తిరుగుతూ బడిబాట కార్యక్రమం**

**ఎల్కతుర్తి, జూన్ 5(జనసముద్రం)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని బావుపేట, తిమ్మాపూర్, ఎల్కతుర్తి, దామెర, దండేపల్లి, కేశవాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల నమోదు కోసం ప్రత్యేక ప్రచారం చేపడుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆటస్థలాలు, ఆధునిక వసతులు,



అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నాయని చెప్పారు.మేధావులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శ్రీధర్, సుధాకర్, జ్యోతి, ముకుంద్ రెడ్డి, సీఆర్పీ మంత్రి రవికుమార్ తదితరులు పాల్గొని బడిబాట ప్రచారాన్ని విజయవంతం చేస్తున్నారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# గ్రామ ప్రజలు ఇంటికొక మొక్కను పెంచుకోవాలి

**●సర్పంచ్ ధర్నాబోయిన కిలేందర్**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** బీబీనగర్ మండల పరిధిలోని మక్త అనంతారం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ ధర్నాబోయిన కిలేందర్ పాలకవర్గ సభ్యులతో గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇంటికొక మొక్క పెంచుకోవాలని తెలిపారు.పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా తమ గ్రామం ముందంజలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యార మనిషా వెంకటేష్ వార్డ్ సభ్యులు మారబోయిన వర్మ ధర్మబోయిన



శ్రీధర్ పుట్ట ప్రసాద్ గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ అంగనవాడి టీచర్ ధర్నాబోయిన కనకదుర్గ ఆశ వర్కర్ పుట్ట సులోచన మేటి ఆముదాల మంజుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బద్దం నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నర్సింహా రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ బద్దం నర్సింహా రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ



కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,రేవంతన్న సైన్యం నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,నాయకులు అంజిరెడ్డి,బొక్క ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ ఆవుసుల

**●పెద్ద శ్రీ రామోజి అనంతచారి గారు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా అకాల మరణం చెందడంతో**

**●వారి కుటుంబానికి ఆర్థిక సహాయం**

**జనసంద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 5**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన అనంత చారి అకాల మరణం చెందగా
పరిస్థితిని ఆకుల మురళీమోహన్ గౌడ్ దృష్టికితీసుకురావడంతో
కుటుంబ సభ్యులు భార్య దేవేంద్రమ్మ గారు,కూతుర్లు పల్లవి,లాస్య,కుమారుడు కళ్యాణ్‌చారి,అలాగే వృద్ధురాలు అనంతమ్మ గారిని పరామర్శించి ధైర్యం చెప్పి



మానవత్వంతో, తన వంతు సహాయంగా 50 కిలోల నాణ్యమైన బియ్యాన్ని అందించడం జరిగింది.
ఆకుల మురళీమోహన్ గౌడ్
అమ్మ ఫౌండేషన్ చైర్మెన్
9440473076
ఈ కార్యక్రమంలో నమిలకొండ శ్రీనివాస్ శివారెడ్డి చొక్కి కైలాసం గడ్డమీదిసాయిచంద్ రాజుచారి శ్రీనివాస్ ఏర్పుల అంజయ్య గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

# ప్రకృతిని రక్షిద్దాం పచ్చదనాన్ని పెంచుదాం



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 5**

కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో ఇ రోజు గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ లత శేఖర్ రెడ్డి మరియు వార్డ్ సభ్యులు శివప్రసాద్ రాంచందర్ మొగులాల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది లత శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ కలుషిత నివారణ లో మనం అందరం భాగస్వామ్యం కావాలని సర్పంచ్ అన్నారు. ఇ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య మరియు వార్డ్ సభ్యులు గ్రామస్తులు బుచలయ తదితరులు ఉన్నారు

## మెదక్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల గొప్పతనాన్ని పర్యాటకుల కు ప్రాచుర్యం కల్పించాలి.....

- మెదక్ ఫారెస్ట్ ను టూరిస్ట్ హబ్ గా రూపొందించాలి.....
- జిల్లావ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ తయారీకి పటిష్ట ప్రణాళిక.....
- ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్.....
- 200 చెట్లతో పర్యావరణ పరిరక్షణ దినోత్సవ ప్రారంభోత్సవం....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, జూన్05( జనసముద్రం న్యూస్):-**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్). హైదరాబాదు నుండి రత్నాకర్, డి ఎఫ్ ఓ జోజి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, సంబంధిత ఎఫ్ ఆర్ ఓ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, యాదగిరి, శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.అనంతరం అటవీ శాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రకారం జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏక్ పెడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం. అన్నారు. ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని, ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో అనుసంధానించి, మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతుంది అన్నారు.మొక్కలు నాటుతున్నప్పుడు, మీ అమ్మ ప్రేమను, త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని హితవు పలికారు.మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు.

అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు.

జిల్లాలో 24% అటవీ సంపద ఉందని ,జిల్లాలో నర్సాపూర్, వడియారం, పరికిబండ, మనోహరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను హైలెట్ చేయడం జరుగుతుందన్నారు.

ఈ ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ కు పిల్లలకు ప్రత్యేక టూర్ అరేంజ్ చేసి వారందరికీ జిల్లాలో అటవీ సంపద ఫారెస్ట్ పార్కులు మొక్కల వల్ల




భావితరాలకు ఉపయోగం సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో అటవీ సంపదను పరిరక్షించడంలో

అటవీశాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అడవులను సంరక్షించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారని వివరించారు.

జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ జిల్లాలో వరల్డ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు విశాఖపట్నంలో సునామీ ఏర్పడినప్పుడు

చెట్లు ఉన్న ప్రాంతాలలో దాని యొక్క తాకిడి చాలా తక్కువ మొత్తంలో ఉన్నది అంటే చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై స్పందించిన ఎస్పీ....





- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలపై ఆరా....
- లారీలు, టార్పాలిన్ల ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు.....
- మెదక్ జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాస రావు.....

**మెదక్ జిల్లా, ప్రతినిధి, జూన్ 05( జన సముద్రం న్యూస్):-**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం మెదక్ లోని దయరా పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్పీ ఇన్స్పెక్టర్ సందీప్‌రెడ్డి, ఎస్ఐ నారాయణతో కలిసి కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేక కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోందని రైతులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు బ్లాక్ టార్పాలిన్లు అవసరమని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్పీ, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి స్పందించిన అదనపు కలెక్టర్ తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీల కొరతపై కూడా ఎస్పీ స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రైతులకు లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎస్పీ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు అప్రమత్తంగావ్యవహరించాలని, సమస్యల పరిష్కారానికి సమన్వయంతోపనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమానికి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సహకారం అందిస్తారని, రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

## కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం స్ఫూర్తితో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు.






**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జూన్ 05)**

ఈ రోజు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు వారి నివాసంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటాలని అన్నారు. బిఆర్ఎస్ అయంలో కేసీఆర్ గారు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి ప్రతి ఇంటి ఇంటికి పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలు పంపిణీ చేశారని అన్నారు. పల్లె ప్రకృతి వనంలో పేరిట ప్రతి గ్రామంలో పార్కులు ఏర్పాటు చేశారని అన్నారు.కెసిఆర్ గారు దురదృష్టితోటి తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపిన హరిత విప్లవకుడు కేసీఆర్ గారు అని అన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ గారి హయాంలో నాటిన చెట్లకు నీళ్లు పోసే పరిస్థితిలో కూడా లేదు అని అన్నారు హరితహారం అనే ప్రోగ్రామ్ని వన మహోత్సవం అనే పేరు మార్చి కానీ చెట్లు నాటినట్లు ఎక్కడ దాఖలు లేవు అని అన్నారు. కాలుష్యం మరియు ఉష్ణోగ్రతలు పెరగడం కారణం చెట్లు లేకపోవడమేనని కావున అందరు బాధ్యతగా చెట్లు నాటి వారిని వాటిని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ మంజుల తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 5, 2026:**

పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఎ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, అధికారులతో కలిసి హాజరై స్వచ్ఛ గ్రామం- సురక్షిత జలవాయు పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయమైన పర్యావరణహిత వస్తువులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. చెట్లు నాటడమే కాకుండా నీటిని పొదుపుగా వినియోగించాలని, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లు, సంచులు, బాటిళ్లు వినియోగించడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని తెలిపారు.

పారిశుధ్య నిర్వహణలో భాగంగా పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని



తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయ సాగు చేయాలని, ఒకే రకమైన పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్






**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

వలిగొండ పోలీస్ స్టేషన్ ని శుక్రవారం రోజున వార్షిక తనిఖీలో బాగంగా జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తునా సిబ్బంది యొక్క యూనీఫాం దరించే విధానం మరియు వారి యొక్క వ్యక్తి గత సామగ్రి ఉండే పెట్టెను తనిఖీ చేసిన యెడల పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని సందర్శించారు.పోలీస్ స్టేషన్ లోపల జనరల్ డైరీ పరిశీలించిన తర్వాత హెల్ప్ డెస్క్ విధులు అడిగి తెలుసుకున్నారు.సెక్షన్ ఇన్చార్జి వద్ద గల జనరల్ డైరీ ని తనిఖీ చేసి వారి యొక్క విధులను గురించి విచారించారు.కోర్టు రికార్డు గది తనిఖీ చేసి ఎవిడెన్స్ ప్రాపర్టీని ఆర్డర్ లో పెట్టుకోవాలి అని ఆదేశించారు.ఈ పెట్టి,పిటిషన్ పెండింగ్,రెజిస్టర్డ్ పిటిషన్ లను ఎప్పటికీఅప్పుడు సంబందిత రికార్డులలో పొందుపరచాలని

ఆదేశించారు.సీసీటీఎన్ఎస్,సిఐఎస్సార్,పోర్టల్ ల పనితీరును పరిశీలించారు.సైబర్ నేరాల వివరాల యొక్క పాత కేసుల వివరాలను కంప్యూటరులో తనిఖీ చేశారు.లాక్ అప్ రూమ్ తనిఖీ చేసి వాటిలో గల సీసీ టీవీల పనితీరు అడిగి తెలుసుకున్నారు.రౌడీ షీటర్ ల యొక్క రికార్డులను పరిశీలించి,వారి యొక్క ప్రవర్తనల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ బయట గల రికవరీ వాహనాలను పరిశీలించి,వాటికి సంబందించిన క్రైమ్ నెంబర్ ని వాటిపైన వేసి వాటి యొక్క నేరాల నెంబర్ ఆధారంగా ఆర్డర్ లో పెట్టాలి అని ఆదేశించారు.ఈ ఇన్స్పెక్షన్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ జోన్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో ఘనంగా పర్యావరణ దినోత్సవం

- పచ్చదనముకై మొక్కలు నాటడం...
- ప్లాస్టిక్ రహిత సమాజం కై అవగాహన సదస్సు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 5: (కోహెడ ప్రసాద్ రావు)**

పల్లెల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీ సర్పంచ్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించని శుక్రవారం రోజున పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పార్కులు రోడ్డుకిరవైపులా ఉన్న ఖాళీ ప్రదేశాల్లో చెట్లను నాటి పచ్చదనం ప్రాముఖ్యతను చాటి చెప్పారు. అలాగే



ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. మండలంలోని తీగలకుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సోమవారం పల్లె గ్రామంలోని మహిళలకు మోతకు ఆకులతో విస్తార్లు కుట్టడం లో అవగాహన కల్పించి వివాహాలు ఇతర శుభకార్యాలలో వీటిని వాడేలా ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సూచించారు. మండల కేంద్రంలోని పార్కులో చెట్లను నాటి పచ్చదనం పై పలువురికి గ్రామ సర్పంచ్ బందెల సుజాత అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భముగా చెట్లు నాటడం తో పాటు పర్యావరణ పరిరక్షణకై చేపట్టాల్సిన



వివిధ అంశాలపై గ్రామస్తులకు పలుచోట్ల అవగాహన కల్పించారు. ఇలా కార్యక్రమం గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు , అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 05**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాలకవర్గం, మండల ఎంఇవో జి. కృష్ణహరి ఏఏపిసి చైర్మన్ సభ్యులు, పుర ప్రముఖులు శ్రేయోభిలాషులు పాల్గొని గ్రామపంచాయతీలో సర్పంచ్ గారు పాఠశాల హామీ పత్రం ఆవిష్కరించి అక్కడినుండి ర్యాలీని ప్రారంభించి బస్టాండ్ వరకు వెళ్ళినారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సర్పంచ్ తల్లిదండ్రులను కోరారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తామని,సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన సుసంపన్నమైన వాతావరణం కల్పిస్తామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. పి. మురళీధర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ , పాలకవర్గం, పుర ప్రముఖులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా వైద్య రంగాలలో దోపిడీని అరికట్టాలి..

- సామాజిక కార్యకర్త యండి అంజద్.

**మిర్యాలగూడ పట్టణం.జూన్ 5.(జనసముద్రం న్యూస్):**

విద్యా వైద్య రంగాలలో జరుగుతున్న దోపిడీని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని సామాజిక కార్యకర్త యండి అంజద్ డిమాండ్ చేశారు,మిర్యాలగూడ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా వైద్య సంస్థలు అధిక ఫీజులు డొనేషన్ల పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు,ఈ దోపిడీపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని ఫీజులను నియంత్రించే చట్టాన్ని తీసుకురావాలని కోరారు,అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొంటూ వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు,విద్యా వైద్య రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం తగిన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు,కొన్ని కార్పొరేట్ విద్యా



వైద్య సంస్థలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు,విద్యా వైద్య రంగాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాలను రూపొందించి వాటిని కఠినంగా అమలు చేయాలని కోరారు,క్షేత్రస్థాయిలో విద్యా వైద్య సేవల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు విద్యా వైద్య రంగాల్లో సంస్కరణలు చేపట్టి కార్పొరేట్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆరోగ్యకరమైన రేపటి కోసం..

# మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 5 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ద్వారకాతిరుమలలో బీజేపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆశీస్సులతో ఈ సామాజిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ద్వారకాతిరుమల మండల ప్రజా వైద్యశాల ఆవరణలోనూ, దొరసానిపాడు గ్రామంలోని నూతనంగా నిర్మించిన పుంతలో ముసలమ్మ గుడి వద్ద మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉంది. మనం నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు అందించే ఆక్సిజన్ వంటిది. గృహాల వద్ద మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి" అని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వాలిడిటీ తీరిన పాత వాహనాలను వినియోగించకుండా కాలుష్యాన్ని అరికట్టాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అడవుల సంరక్షణ మరియు పచ్చదనం పెంపుదలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలక వీరస్వామి, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మైలు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మిడత నాగేశ్వరావు, మండల అధ్యక్షులు రాయపాటి ఎన్. వి. శివరాజు చౌదరి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లాడ ఉమామహేశ్వరి, హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లో మెరిసిన జడ్పీహెచ్ఎస్ పినపాక విద్యార్థిని.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 5.**

పినపాక మండలంలోని జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాలకు చెందిన విద్యార్థి కోణా ప్రతీకా చౌదరి జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం ( ఎన్.ఎం.ఎం.ఎస్ ) స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయింది . ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల



నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ. 12,000 చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విజయం సాధించిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలు సాధించగలరని ఈ ఫలితం నిరూపించిందన్నారు. ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం...

- **సిసి రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్ సప్న ఉషయ్య, ఉప సర్పంచ్ నిర్మల శేఖర్ యాదవ్....**

**కొల్చారం, జూన్ 05, (జనసముద్రం న్యూస్):-**

కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం పనుల కొరకు ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు అయినవి అని గ్రామ సర్పంచ్ స్వప్న ఊష య్య తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఒకటవ వార్డు, పదవ వార్డులలో నూతనంగా చేపట్టనున్న 250 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ



పనులు శుక్రవారం గ్రామ సర్పంచ్ స్వప్న ఊష య్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మంజూరు చేయించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందాపురం నిర్మల శేఖర్ యాదవ్ , మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు ,పంచాయతీ సెక్రెటరీ మమత, వార్డు మెంబర్స్ అక్కిం ప్రవీణ్ యాదవ్, తోశ నవీన్, పసుల రేఖ యాదగిరి, నాయకులు ఎంచర్ల శేఖర్ యాదవ్,ఎంబరి శేఖర్ వడ్ల సంతోష్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏ 1 యాప్ పై శిక్షణ ఇస్తున్న సీడీపీవో,వైద్యాధికారి.

**ఏ1 యాప్ పై శిక్షణ**

**జన సముద్రం న్యూస్ జూన్ 5 పుల్లల చెరువు.**

.మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏ1 యాప్ పై శుక్రవారం శిక్షణ నిచ్చారు. ఏ1 యాప్ లో 0..6 వయస్సు పిల్లలను ఎలా స్క్రీన్ చేయాలి. పిల్లల్లో ఎలా అభివృద్ధి ఉంది,పిల్లలలో మైల్డ్ స్టోన్స్ గుర్తించటం,నవ చేతన 0.3 వయస్సు పిల్లల ఆధార్,3.6 సంవత్సరాల పిల్లల్లో స్క్రీన్ చేసేటప్పుడు తప్పనిసరిగా తల్లి ఆమోదం తీసుకోవాలని




అధికారులు తెలిపారు. తల్లి,పిల్లలతో లవ్,టాక్,ప్లే ఈమూడు విధాలతో పిల్లలను చూడాలని వారన్నారు. మంచి ఆరోగ్యం,మంచి న్యూట్రిషన్,హైజి ని తప్పని సరిగా చేసుకోవాలన్నారు. 10 వ తేదీ నుండి ఏ1 యాప్ అంగన్వాడీ కార్యకర్త ఫోన్ లో ఇన్ స్టాల్ అవుతుందని,10 వ తేదీ తరువాత ముఖ్యమంత్రి లాంచ్ చేస్తారని వారు తెలిపారు. సీడీపీవో హేమలత భాస్కర్, ప్రభుత్వ వైద్యాధికారి శ్రీ నాథ్,ఐసిడిఎస్ సూపరవైజర్ కె.వి.సుబ్బమ్మ శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిరక్షణ భవిష్యత్ తరాలకు భరోసా : ఎఫ్ ఆర్ ఓ స్నేహలత.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 5.**

మొక్కలు భవిష్యత్తు యువతకు చక్కని జీవన ప్రమాణాలకు, ఆరోగ్యవంతమైన సమాజానికి ఎంతో దోహదపడుతుందని ఏడూళ్ల బయ్యారం ఫారెస్ట్ రేంజర్ స్నేహలత తెలిపారు. పినపాక మండలంలో ఏడూళ్ల బయ్యారం ఫారెస్ట్ రేంజ్



ఆఫీసులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రకృతి సంపదలను కాపాడుకోవడం, కాలుష్యాన్ని నియంత్రించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలతోనే మనం జీవిస్తున్నామని, వాటిని కాపాడితే మనకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. మండల ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి శాఖ లక్ష్యాలను సాధించాలి.....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, జూన్05( జన సముద్రం న్యూస్):-**






గ్రామీణ అభివృద్ధి శాఖ 2026-2027 సంవత్సరానికి శాఖ లక్ష్యాలను సాధించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన మహిళ సంఘాల నమోదు, శ్రీనిధి లోన్స్,ధాన్యం కొనుగోళ్లు,ఇందిరా మహిళా చీరలపంపిణీ,గోదాములు, వ్యవసాయ ఉత్పత్తులు, సోలార్ పంపు సెట్లు, పెట్రోల్ బంకులు, చేయూత పింఛన్ల లో లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి, శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నివారణ కోసం ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గార్ల ఆదేశానుసారం సందీప్ కుమార్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్థిక శాఖ రాబోయే వర్షాకాల నిమిత్తం విపత్తు నివారణ నిర్వహణ కోసం జూన్ 5వ తేదీన సాయంత్రం 5 గం. కు విద్యుత్ సౌధలో మొదటి సమావేశం ఏర్పాటు చేసి వివిధ శాఖల సన్నద్ధం పై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు నివారణ కోసం ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఒకవేళ విపత్తు సంభవించినచో సమర్థవంతంగా ఎదుర్కొనుటకు వివిధ శాఖల మధ్య ఉండవల్సిన సమన్వయం పైన సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేసారు. ఇందుకు అవసరమయ్యే ఆర్థిక సదుపాయాలు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆదాయ వనరులని పూర్తిగా వినియోగించాలని సూచించారు. ఖైరతాబాద్ విద్యుత్ సౌధలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ విపత్తుల నిర్వహణ శాఖ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ాణ=ఖీ-ు+ూా బెటాలియన్స్, పంచాయత్ రాజ్ శాఖ, నీటిపారుదల శాఖ,

## ఘనంగా లలిత సహస్రనామ పారాయణము



**జనసముద్రంన్యూస్,కోహెడ ,జూన్ 5: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ పార్వతి దేవాలయములో శుక్రవారం రోజున సామూహిక లలితా సహస్రనామ పారాయణ భక్తిశ్రద్ధలతో గావించారు. పురుషోత్తమ మాసముగా లక్ష్మీనారాయణకి అత్యంత ప్రీతికరమైన ప్రస్తుతఅధిక జేష్టమాసంలోని శుక్రవారం కావడంతో మహిళలు ఆలయంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయములోని భక్తుల కోరికలు తీర్చే అమ్మవారిగా పేరుందిన పార్వతీ మాత విగ్రహానికి తొలుత పంచామృత అభిషేకములు, స్త్రీ సూక్త విధానంలో పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ దేశపతి విద్యాసాగర శర్మ ఘనంగా వైభవంగాను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయంత్రం వేళలో లలితా సహస్రనామ పారాయణం తదితర పూజా కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మికత వాతావరణం వెల్లి విరిసింది అలాగే భక్తుల అమ్మవారి నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది.

## ఎస్సీ పాలెంలో వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**గ్రామ పంచాయతీ కార్యదర్శికి డా. మహబూబ్ వలి వినతి**



**తర్లపాడు, జూన్ 5 (జన సముద్రం న్యూస్)**

తర్లపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలోని కొత్తగా ఏర్పడిన ఎస్సీ పాలెంలో వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానికులు తన దృష్టికి తీసుకురావడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మకు వినతిపత్రం అందజేసి వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు లేని ప్రాంతాలను గుర్తించి త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పద్మశ్రీ మందా కృష్ణ(మాదిగ)ను మర్యాదపూర్వకంగా కలిసిన

- **ఎం వి ఎస్ ఫౌండేషన్ - నేతలు**
- **మామిడి బ్రదర్స్ నరేంద్ర (నాని సురేంద్ర (నాని)!**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయ పురం గ్రామం మాజీ సర్పంచ్ దివంగత మామిడి వెంకట శాస్త్రి తనయులు ఎంవీఎస్ ఫౌండేషన్ నేతలు మామిడి నరేంద్ర (నాని) సురేంద్ర (నాని)ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందా కృష్ణ మాట్లాడుతూ ఎం వి ఎస్



ఫౌండేషన్ మరియు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో అత్యవసర సమయములో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి నిరంతరం రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడుతు తిరువూరు నియోజవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎంవిఎస్ ఫౌండేషన్ నేతలు మామిడి బ్రదర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలిపి ఆశీర్వదించిన మంద కృష్ణ మాదిగ.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పూలమొక్కను అందజేశారు





**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,జూన్ 5 వ తేదీ**

జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇంచార్చ్, రాష్ట్ర పౌరసరఫరాలు మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు పూలమొక్కను అందజేసారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ రీజియన్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జుత్తుగ నాగరాజు, డిసియంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ లు పూలబోకేలు, పూలమొక్కలను అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెజ్జు సుబ్బారావు దివ్యాంగుని దగ్గరకు స్వయంగా వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకుని, స్పందించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



**జనసముద్రం న్యూస్,ఏలూరు,జూన్ 5వ తేదీ**

జిల్లా కలెక్టరేటు శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి జిల్లా పర్యటన భాగంగా కలెక్టరేటు ప్రాంగణం వద్ద ఉన్న ఏలూరు 14వ డివిజన్ నివాసి వెజ్జు సుబ్బారావు దివ్యాంగుని దగ్గరకు స్వయంగా వెళ్ళి సమస్యను, ఆరోగ్యవివరాలు, కుటుంబ యోగక్షేమాలను జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అడిగి తెలుసుకున్నారు.

మూడు చక్రాలు వాహనం తరచూ రిపేర్లు వస్తున్నాయని, ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున రిపేర్లు చేయించుకునే పరిస్థితిలో లేనని ఇంచార్చ్ మంత్రికి మొరపెట్టుకున్నారు. దీంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించి దివ్యాంగులు పెన్షన్ ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే ఇంటికి వచ్చి ఇస్తున్నారా, లేక ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అడగగా బాగానే ఇస్తున్నారని చెప్పడంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు. మూడు చక్రాలు వాహనం రిపేర్లు చేయిస్తానని భరోసానివ్వడంతో దివ్యాంగులు వెజ్జు సుబ్బారావు ఆనందం వ్యక్తం చేసి, ఇంచార్చ్ మంత్రికి కృతజ్ఞతలను తెలియజేశారు. రిపేర్లు చేయించి దివ్యాంగులకు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ని, జిల్లా ఇంచార్చ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ రీజియన్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు లు పాల్గొన్నారు.

# గండవరంలో ఉచిత కళ్ళజోడులు పంపిణీ చేసిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

**నెల్లూరు, జూన్ 5 , జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గండవరం గ్రామంలో ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రపౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నారాయణ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు .

ఈ శిబిరంలో గ్రామస్తులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య నిపుణులచే అవసరమైన సూచనలు, సలహాలు అందించారు .

శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం కళ్లజోడులు అవసరమైన వారిని గుర్తించి, వారికి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తన స్వంత నిధులతో, తన తల్లిదండ్రులు వేమిరెడ్డి రాజారామిరెడ్డి, వనజమ్మ స్మారకార్థం ఉచితంగా కళ్లజోడులను అందజేశారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఇటువంటి



కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సేవలను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కి గ్రామస్తులు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .

# గంగపేరూరు చెరువుకు పునర్జీవం.. కంపచెట్ల తొలగింపు పనులు ప్రారంభం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జూన్ 5:**

గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల పరిరక్షణ, చెరువుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో గంగపేరూరు చెరువులో కంపచెట్ల తొలగింపు పనులు శుక్రవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆదేశానుసారము ప్రారంభమయ్యాయి. చెరువులో పెరిగిన కంపచెట్ల తొలగింపునకు సుమారు రూ.5 లక్షల నిధులు మంజూరు కావడంతో జేసీబీల సహాయంతో పనులు చేపట్టారు.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మ టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. చెరువులో కంపచెట్లు విస్తరించడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు రైతులు, పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల ద్వారా చెరువు సామర్థ్యం పెరిగి భవిష్యత్తులో వర్షపు నీటి నిల్వకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

గ్రామీణాభివృద్ధి, నీటి వనరుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, చెరువుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయ రంగానికి బలోపేతం కలుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. చెరువు శుభ్రపరిచే పనులు పూర్తయితే భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గంగపేరూరు చెరువు ఛైర్మన్ కె. వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లలిత్, గ్రామ సచివాలయ కార్యదర్శి సౌజన్య, సుబ్బయ్యబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# మట్టి పరీక్షల నుండి సుస్థిర దిగుబడుల అవగాహనా

**-ఖేత్ బచావో అభియాన్ కింద శాస్త్రీయ పోషక నిర్వహణపైన.**
**-రైతులకు మార్గనిర్దేశం చేసిన ఐసిఎఆర్,ఐఐ యం ఆర్.**





**కుందుర్పి జూన్ 5, జనసముద్రం న్యూస్ :**

మట్టి పరీక్షలు నుంచి సుస్థిర దిగుబడుల దిశగా ఖేత్బచావో అభియాన్ క్రింద శాస్త్రియ పోషక నిర్వహణపైన రైతులుకు వినియోగించు ఐసిఎఆర్, ఐఐ యంఆర్ సంస్థ మార్గనిర్దేశం చేశారు.

గురువారం ఈ కార్యక్రమం ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన పరుశురాం పురము గ్రామంలో చేపట్టారు.

వ్యవసాయ ఉత్పాదకతకు మరియు సుస్థిర వ్యవసాయానికి పునాది అయిన ఆరోగ్యకరమైన నేలల ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆప్ మిలిట్స్ రిసర్చ్ సంస్థ, హైదరాబాద్‌లోని గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ అన్న ఆధ్వర్యంలో 2026 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లాలోని పరశురాంపుర గ్రామంలోని కుసుమ గిరి రైతు ఉత్పత్తి సంస్థ వద్ద “సమతుల్య ఎరువుల వినియోగం , నేల ఆరోగ్య నిర్వహణ” అంశంపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఐసిఎఆర్, ఐ ఐ యం,ఆర్ సాంకేతిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం, ఎరువుల వినియోగ సామర్థ్యం, వ్యవసాయ ఉత్పాదకత , రైతుల ఆదాయాన్ని పెంపొందించే శాస్త్రీయ పోషక నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాలకు చెందిన 105 మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరు ప్రధానంగా వేరుశెనగ,చిరుధాన్యాలు, కందులు, పొద్దుతిరుగుడు, ఇతర వర్షాధార పంటలను సాగు చేస్తున్నారు.

శాస్త్రవేత్తలు సరైన మోతాదులో, సరైన సమయంలో సరైన పద్ధతిలో ఎరువులు వాడటం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు దీర్ఘకాలిక నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. నేల పరీక్షల ద్వారా పోషక స్థితి , లోపాలను గుర్తించి, ప్రతి ప్రాంతానికి ,పంటకు అనుగుణంగా పోషక నిర్వహణ చేపట్టాలని సూచించారు. దీనివల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గి, ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.

ఖేత్ బచావో అభియాన్ లక్ష్యాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. నేలలో సేంద్రియ కార్బన్ పెంపు, తేమ సంరక్షణ, జీవక్రియల వృద్ధి, అవసరం లేని వ్యవసాయ ఖర్చులను తగ్గించే మార్గాలపై నిపుణులు చర్చించారు. ఉత్పాదకతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే సమగ్ర పోషక నిర్వహణ పద్ధతులను అవలంబించాలని రైతులను ప్రోత్సహించారు.

రైతులు పోషక లోపాలు, ఎరువుల షెడ్యూల్, నేల పరీక్ష విధానాలు , పంటలవారీగా అవసరమయ్యే పోషకాలపై నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. స్థానిక వ్యవసాయ-వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రవేత్తలు ప్రాయోగిక సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 350 మంది రైతులకు 3 టన్నుల నాణ్యమైన చిరుధాన్యాల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పంట అనంతర నిర్వహణ మెరుగుపరచడం, ధాన్య నష్టాలను తగ్గించడం కోసం 50 మంది షెడ్యూల్డ్ కులాల రైతులకు టార్పాలిన్లను అందజేశారు.

చర్చల సందర్భంగా అనేక మంది రైతులు తక్కువ పెట్టుబడులు, వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యం , అధిక పోషక విలువల కారణంగా సంప్రదాయ వేరుశెనగ సాగు నుండి చిరుధాన్యాల ఆధారిత వ్యవసాయ విధానాల వైపు క్రమంగా మారేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. శాస్త్రీయ ఎరువుల నిర్వహణ ద్వారా నేల సారం పెంపు, ఖర్చుల నియంత్రణ మరియు లాభదాయకత పెరుగుతాయని ఈ శిక్షణ ద్వారా తమకు స్పష్టమైన అవగాహన లభించిందని రైతులు తెలిపారు.ఈ కార్యక్రమం ముగింపులో రైతులు సమతుల్య పోషక నిర్వహణ పద్ధతులను అవలంబించి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ ఖేత్ బచావో అభియాన్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సంకల్పించారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్,లు సంగప్ప, శ్రీ నివాస్ బాబు, రవి, ప్రశాంత్, నాయకత్వం వహించారు. మనోహర, యశోద, నవీన్, అరుణ్ కుమార్,లు ,అమిన్ లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో చిక్కన్న, నరసింహ స్వామి మూర్తి, కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ల మండలి ,విశేష సహకారం అందించారు. రైతుల అధిక పాల్గొనడంతో ఈకార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

# అమ్మ పేరు తో మొక్క నాటుదాం,భవిష్యత్ తరాలకు పచ్చని బహుమతి అందిద్దాం

**నెల్లూరు, జూన్ 5, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరదయ్యపాలెం మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ అంకితభావాన్ని చాటుకున్నారు. “అమ్మ పేరు తో మొక్క నాటుదాం“ అనే ప్రధానమంత్రి పిలుపును ఆచరణలో పెడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ప్రకృతి పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకం ఒక శాశ్వత పరిష్కారమని తెలిపారు. ఒక మొక్క నేడు నాటితే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని




చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం “గ్రీన్ ఆంధ్రప్రదేశ్“ లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పచ్చదనం పెంపు ద్వారా గ్రామాలు, పట్టణాలు మరింత ఆహ్లాదకరంగా మారడంతో పాటు ప్రకృతి సమతుల్యత కూడా కాపాడబడుతుందని అభిప్రాయపడ్డారు.


ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కె,దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం,డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుత్తి త్యాగరాజు, సీనియర్ మహిళా నాయకురాలు శుభరత్నమ్మ, జనసేన జిల్లా కార్యదర్శి,తడ శ్రీను, ప్రధాన కార్యదర్శి వేలూరు,సూర్యనారాయణ,, మాజీ ఉపాధ్యక్షులు బి ప్రసాద్, ఉపాధ్యక్షులు లోకేష్, ఓబీసీ మోర్చా, కమ్యూనిటీ అధ్యక్షులు, వాసు రెడ్డి,భరణి, బాల్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

“ఒక్కో ఇంట్లో ఒక్కో మొక్క, ప్రతి గ్రామంలో పచ్చని భవిష్యత్“ అనే సందేశంతో ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# గులికల తోనే వ్యక్తి ఆరోగ్యం నయనం అయ్యేనా?



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాలం రామాంజనేయులు.




కుందుర్పి ప్రభుత్వ ఆసుపత్రి

**- ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్లు లేవు ఆందోళనలో చికిత్స నిమిత వచ్చే జనులు.**
**- ప్రభుత్వ ఆసుపత్రి కన్నా - ప్రైవేట్ ఆసుపత్రి మిన్న.**
**- జనసముద్రం విలేఖరి పర్యవేక్షణలో లోపాలు వెల్లడి.**

**కుందుర్పి జూన్, 5,జనసముద్రం న్యూస్‘**

మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్స కోసం వచ్చే జనులుకు కేవలం వైద్య అధికారులు కేవలం గులికలతోనే సరి పెడుతున్నారు ఇంజక్షన్లు వేయమని ప్రజలు కోరిన తమ ఆ వద్ద స్టాక్ నిలువ లేదని అధికారులు చెబుతున్నారు. ఇలా అయితే వ్యక్తి కి కేవలం ట్యాబ్లెట్ తోనే ఆరోగ్యం నయనం అయ్యేనా అని బాధితులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం జనసముద్రం విలేఖరి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించాడు. ఈ ఆస్పత్రిలో పలుకుబడి ఉన్న వ్యక్తులకి ఇంజక్షన్లు వేస్తారని సామాన్య ప్రజలకు ఇంజక్షన్లు వేయకుండా టాబ్లెట్ ఇచ్చి పంపిస్తారని ఆ ప్రజలు బహిరంగ చర్చించుకుంటున్నారు.

ఈ పరిశీలనలో పలు బయటపడ్డాయి. వైద్య చికిత్స కోసం ఆసుపత్రిని సందర్శించిన జనులను బండ మీద పల్లె రామాంజనేయులు కుందుర్పి గ్రామానికి చెందిన కుమార్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. ప్రభుత్వ ఆసుపత్రి కన్నా ప్రైవేట్ ఆసుపత్రి మిన్న అన్న చందంగా వైద్య సేవలు ఇక్కడ నెలకొన్నాయి.

బండమీద పల్లె వ్యలం, రామాంజనేయులకు, ఆయాసం, దగ్గు, మోకాళ్ళు నొప్పులు తో బాధపడుతూ ఆసుపత్రిని మెరుగైన చికిత్స కోసం ఆశ్రయించానని తెలిపారు. కానీ ఆసుపత్రిలో కేవలం మాత్రలను అంటగట్టి తమ వద్ద ఇంజక్షన్లు లేవు అని బండమీద పల్లి ఎ, ఎన్, ఎమ్ వద్ద పొందాలని సూచించారు. త ద్వారా మాత్రల కోసం బండ మీద పల్లి నుంచి టీవీఎస్ ద్విచక్ర వాహనానికి పెట్రోల్ వేసుకొని ఇక్కడకు ఎందుకు వచ్చావు అని ఆశ్చర్యపరిచేలా వ్యాఖ్యానించారు. కుందుర్పి వాసి కుమార్ అనే వ్యక్తి మోకాలు నొప్పులతో, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం లక్షలు ఖర్చు పెట్టి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యం కార్యాచరణాలలో నీరుకారిపోతుంది. ఇలా అయితే ప్రభుత్వ ఆసుపత్రి పైన ప్రజలలో నానాటికి నమ్మకం సన్నగిల్లిపోతుంది అనడంలో సందేహం లేదని బండిమీద పల్లి వాసి వ్యాలం రామాంజనేయులు ఆందోళన చెందుతున్నాడు. పేదలకు ప్రభుత్వ వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అని బాధితులు విలేకరితో వాపోయారు. ఆసుపత్రిలో పేదలకు సరైన వైద్య సేవలు అందక అధిక శాతం ప్రజలు ప్రైవేట్ వైద్య చికిత్స కోసం డబ్బులు వెచ్చించి మొగ్గు చూపుతున్నారు. వైద్య చికిత్స కోసం వచ్చే ప్రజలు ఆస్పత్రిలో మాత్రలు మాత్రమే ఇంజక్షన్లు లేవని నిరాశతో ముఖం చాటేసుకొని చేసేదేమీ లేక వెను తిరుగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి కుందుర్పి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య చికిత్స కోసం వచ్చే జనులకు ఇంజక్షన్లు స్టాక్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వైద్య అధికారిని జన సముద్రం విలేఖరి వివరణ కోరగా పి హెచ్ సి, లో కొన్నే స్టాక్ ఉన్నాయని ఈ విషయంలో బాధితులు ఎవరైనా అడిగితే వైద్య అధికారి దగ్గర మాట్లాడదామని జన సముద్రం విలేకరికు తెలియజేసారు.

## ప్రధాన రహదారి పక్కనే లోతైన ఆక్వా చెరువు చోద్యం చూస్తున్న అధికారులు

## వెంప ముత్యాలపల్లి ప్రధాన రహదారిపై ప్రమాదకర పరిస్థితి

మొగల్తూరు జూన్ 05 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్



మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి భీమవరం మండలం వెంప వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిని అనుకుని ఉన్న లోతైన ఆక్వా చెరువు స్థానిక ప్రజలు, వాహనదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. రహదారికి అత్యంత సమీపంలో చెరువు ఉండటంతో ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడం రోడ్డు చెరువులోకి జారిపోవడం పలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు, వాహనదారులు ఈ రహదారి గుండా పేరుపాలెం బీచ్కు వెళ్లడానికి ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. పాదచారులు ప్రమాదవశాత్తు చెరువులో పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.
ఇంతటి ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు
తీసుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రక్షణ కంచె ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ ఆక్వా చెరువుపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీరకుప్పం భూపతేశ్వర కోన మార్గంలో భారీ వృక్షారోపణ



నెల్లూరు, జూన్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా, నాగలాపురం మండలం బీరకుప్పం గ్రామంలోని భూపతేశ్వర కోన మార్గం ఇరువైపులా 2 కిలోమీటర్ల మేర భారీ వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. దామోదరన్ పాల్గొని మొక్కలు నాటారు. రహదారి అందాన్ని పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కేవీబీపురం మండల అధ్యక్షులు వి. థామస్ , టీడీపీ నాయకులు శేఖర్ , జనసేన నాయకులు రాజేశ్వరన్, దేవ, భాస్కర్, వెంకటేష్, విజయ్,ఢిల్లీ, అప్పు, శివ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వీరమహిళలు, అటవీ శాఖ సిబ్బంది కూడా పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.
స్థానిక రైతులు, ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సందేశం ఇచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచే బాధ్యత తీసుకుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు.

## అధిక ఫీజులు కట్టమని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేయవద్దు : నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,
రెంటచింతల మండలం, జూన్ 5 ;
రెంటచింతల మండలంలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులు కట్టమని, మీ పొలాలు అమ్మి కట్టండి, మీ ఇల్లు, స్థలాలు అమ్మి కట్టండి అని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి అన్నారు. ఇలా ఒత్తిడి చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని, ఆ విద్యా సంస్థల గుర్తింపు ను రద్దు చేసేలా పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఒత్తిడి చేయవద్దని హితవు పలికారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు.

## బీసీ హాస్టల్ నందు జరిగిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 5 ;
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పదో వార్డులో మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, పల్నాటి పులి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ బీసీ హాస్టల్ నందు పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని 10వ వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష తెలియజేశారు.

## కస్తూర్బా స్కూల్ మరియు బీసీ హాస్టల్ లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం







జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 5 ;
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా... మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని కస్తూర్బా స్కూల్లో మరియు బీసీ హాస్టల్ లో మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ - 3 మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు సైకిల్ తొక్కి, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

## పేర్ని నాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- బీఎల్ఏ శిక్షణ సమావేశాన్ని వ్యక్తిగత దూషణల వేదికగా మార్చడం దురదృష్టకరం: యార్లగడ్డ
- నేను దివాళా తీశానంటున్న నువ్వు.. నేను ఇచ్చిన డబ్బులు ఎప్పుడు తిరిగి ఇస్తావో చెప్పు: యార్లగడ్డ
- మంత్రి పదవి వచ్చిన రోజు నా భవనంలో విజయసాయి రెడ్డి ఫోన్ కోసం వేచి చూసింది నిజం కాదా?: యార్లగడ్డ
- డబ్బుల పెట్టెల ఆరోపణలు పచ్చి అబద్ధాలు.. నిజాలు తెలుసుకోవాలంటే జగన్‌ను అడిగి తెలుసుకో : యార్లగడ్డ
- గన్నవరానికి నువ్వేం చేశావో చెప్పు.. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం: యార్లగడ్డ
- కేడీసీసీ బ్యాంకును రూ.115 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చా: యార్లగడ్డ వెంకట్రావు
- గన్నవరంలో మట్టి దందా చేయలేదు.. రైతులకు, పేదలకు ఉచితంగా మట్టి ఇచ్చా: యార్లగడ్డ
- 'లంబు, జంబు, చెంబు' భాష మానుకుని పార్లమెంటరీ భాషలో మాట్లాడు : యార్లగడ్డ
- కృష్ణా జిల్లా గౌరవాన్ని దిగజార్చేలా పేర్ని నాని వ్యాఖ్యలు: వీరంకి గురుమూర్తి
- రాజకీయ హుందాతనం మరిచి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు: వీరంకి
- అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడలేక వ్యక్తిగత విమర్శలకు పరిమితం: చలమలశెట్టి రమేష్
- యార్లగడ్డ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే పేర్ని నాని విమర్శలు: రమేష్
- రాజకీయాల్లో సంస్కారం, హుందాతనం పాటించాలని పేర్ని నానికి హితవు: కూటమి నేతలు



గన్నవరం:జనసముద్రం న్యూస్:జూన్ 5
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తనపై చేస్తున్న వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) శిక్షణ ఇచ్చేందుకు నిర్వహించిన ఎస్ఐఆర్ సమావేశాలను వ్యక్తిగత విమర్శలకు వేదికగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపడం, పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జిల్లా అధ్యక్షుడి బాధ్యత అని, అలాంటి వేదికలపై తన గురించి అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఎల్ఏలకు శిక్షణ ఇవ్వాల్సిన సమావేశాల్లో వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల కార్యకర్తలకు ఎలాంటి ప్రయోజనం అని వ్యాఖ్యానించారు. పేర్ని నాని తన రాజకీయ వైఖరిని తరచూ మార్చుకుంటూ ఉంటారని యార్లగడ్డ విమర్శించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర విమర్శలు చేసి, తరువాత వారినే పొగిడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్‌పై కూడా అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు. తాను దివాళా తీశానంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎనిమిదేళ్ల క్రితం పేర్ని నానికే తాను అప్పు ఇచ్చానని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఆ డబ్బులు ఎప్పుడు తిరిగి ఇస్తారో ప్రజల ముందే చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బుల పెట్టెల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తాను ఎవరి వద్ద నుంచి చందాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఆ విషయంపై నిజాలు తెలుసుకోవాలంటే జగన్ మోహన్ రెడ్డినే అడగాలని సూచించారు. అభివృద్ధి అంశాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, పేర్ని నాని మంత్రిగా ఉన్న సమయంలో గన్నవరం నియోజకవర్గానికి అదనంగా ఏమి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తాను కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఉన్నప్పుడు బ్యాంకును రూ.115 కోట్ల లాభాల్లోకి తీసుకువచ్చానని, 'రైతు నేస్తం' వంటి పథకాలను అమలు చేశానని గుర్తు చేశారు. గన్నవరంలో తాను ఎలాంటి మట్టి దందా చేయలేదని, రైతులు, పేదలకు ఉచితంగా మట్టి అందించానని స్పష్టం చేశారు. గతంలో పేర్ని నానికి మంత్రి పదవి వచ్చిన సమయంలో విజయసాయి రెడ్డి ఫోన్ కోసం తన భవనంలోనే రాత్రి 11:30 గంటల వరకు వేచి చూసిన విషయాన్ని యార్లగడ్డ గుర్తు చేశారు. కొడాలి నాని ద్వారానే తమకు పరిచయం ఏర్పడిందని, గత అనుబంధాలను మరిచి ఇప్పుడు వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. అలాగే వంగవీటి రాధాకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇవ్వాలని జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో తానే గట్టిగా వాదించానని, ఈ విషయాన్ని వంగవీటి రాధానే ధృవీకరించగలరని చెప్పారు. రాధాకు స్నేహితుడినని చెప్పుకునే పేర్ని నాని ఆ సమయంలో ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసుల కారణంగా గత 19 నెలలుగా అమెరికా వెళ్లలేకపోయానని, ప్రస్తుతం కోర్టు అనుమతితో వ్యక్తిగత పనుల నిమిత్తం పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్తున్నట్లు తెలిపారు. తాను లేని సమయంలో అసత్య ప్రచారాలు చేయవద్దని, తిరిగి వచ్చిన తర్వాత ఏ అంశంపైనైనా, ఏ వేదికలోనైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాజకీయాల్లో పరుష పదజాలానికి తావు ఉండకూడదని, "లంబు, జంబు, చెంబు" వంటి పదజాలాన్ని ఉపయోగించడం మానుకుని ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై పార్లమెంటరీ భాషలో చర్చించాలని పేర్ని నానికి సూచించారు. గన్నవరం నియోజకవర్గంలో 13 నెలల పాటు పాదయాత్ర చేసి ప్రతి గ్రామం, ప్రతి గడపకు వెళ్లానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు.
కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, కృష్ణా జిల్లా అనేక మంది మహానుభావులు జన్మించిన గడ్డ అని, పుచ్చలపల్లి సుందరయ్య, నందమూరి తారక రామారావు వంటి ఎంతో మంది మహనీయులు ఈ జిల్లాకు, రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారని అన్నారు. అలాంటి చరిత్ర కలిగిన జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న పేర్ని నాని హుందాతనం మరిచి అనుచిత భాషలో మాట్లాడటం బాధాకరమని విమర్శించారు. రాజకీయాల్లోకి వచ్చే యువతకు ఇలాంటి వ్యాఖ్యల ద్వారా ఎలాంటి సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలని హితవు పలికారు. గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల గురించి మాట్లాడే నైతిక హక్కు పేర్ని నానికి లేదని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేసిన వ్యాఖ్యలకు రాజకీయంగా సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం పేర్ని నాని స్థాయిని తెలియజేస్తోందని విమర్శించారు. డీఎస్సీ నియామకాల విషయంలో కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసిందని తెలిపారు.
గన్నవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి చలమలశెట్టి రమేష్ మాట్లాడుతూ, పేర్ని నాని వ్యాఖ్యలు రాజకీయ హుందాతనానికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ విధానం కాదన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడిపై ఆధారరహిత ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. విమర్శలు చేయాలంటే అభివృద్ధి, పాలన, ప్రజా సమస్యలపై చేయాలని, వ్యక్తిగత విమర్శలు, పరుష పదజాలం మానుకుని హుందాగా రాజకీయాలు చేయాలని పేర్ని నానికి సూచించారు.

## జూలై 9, 10 తేదీలలో విశాఖపట్నంలో వరల్డ్ ఫుడ్ ఇండియా-2026 సదరన్ స్టేట్స్ ఎడిషన్


- ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్.
- జిల్లా ఎపిఎంఐపీ పీడి, ఏపీ ఎఫ్ పి ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మ.

నెల్లూరు, జూన్ 05: జనసముద్రం జిల్లా ప్రతినిధి.
కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో వరల్డ్ ఫుడ్ ఇండియా–2026 సదరన్ స్టేట్స్ ఎడిషన్ కార్యక్రమాన్నిజూలై9,10 తేదీలలో విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎపిఎంఐపీ పీడి, ఏపీ ఎఫ్ పీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో దక్షిణ భారత రాష్ట్రాలకు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల వివిధ ఉత్పత్తుల ప్రదర్శనలు, ప్రత్యేక స్టాళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లస్థాపనకుప్రభుత్వంకల్పిస్తున్నప్రోత్సాహకాలు ,సౌకర్యాలపైఅవగాహనసదస్సులునిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ఎన్. చంద్రబాబు నాయుడు తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.
ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పనిచేస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎమ్మెస్ ఎం ఈ ఎస్ ) తమ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో ప్రదర్శించుకునేందుకు, మార్కెటింగ్ అవకాశాలను పెంపొందించుకునేందుకు, కొత్త వ్యాపార భాగస్వామ్యాలను ఏర్పరచుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.
ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని పరిశ్రమల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్టాళ్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమ ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణతో పాటు వ్యాపారాభివృద్ధిని సాధించాలని ఎపిఎంఐపీ పీడి, ఏపీ ఎఫ్ఈపిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మ కోరారు.
ఇందుకు సంబంధించి https://regional.world-foodindia.gov.in/Registrations/indeI.php ·...ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు కోరారు.
వరల్డ్ ఫుడ్ ఇండియా–2026 సదరన్ స్టేట్స్ ఎడిషన్ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏపీ ఎఫ్ పి ఎస్,నెల్లూరు వారి ఫోన్ నంబర్ 7995087051 ద్వారా లేదా అలెన్ మాథ్యూ, సీఈఓ, ఏపీ ఎఫ్ పి పి ఎస్ నెల్లూరు ఇన్‌చార్జి వారి ఫోన్ నంబర్ 9447160572 ద్వారా సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.


## పచ్చని భవిష్యత్తు కోసం ప్రకృతిని పరిరక్షిద్దాం

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - మొక్కలు నాటిన విద్యార్థినులు

జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,జూన్6
పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించి, కార్యాచరణకు పురికొల్పడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంవత్సరం, "ప్రకృతి స్ఫూర్తితో. వాతావరణం కోసం. మన భవిష్యత్తు కోసం." అనే అధికారిక థీమ్ తో పర్యావరణ ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా, విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఎ) విద్యార్థులు, అధ్యాపక బృందం ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
వృక్షశాస్త్ర విభాగాధిపతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ అయిన డాక్టర్ కె. మాణిక్య కుమారి నేతృత్వంలో, ఆ




క్లబ్ విద్యార్థినులు మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు, పండ్ల చెట్లను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.
స్థానిక వృక్షసంపదను పునరుద్ధరించడానికి లేదా మెరుగుపరచడానికి, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏర్పడే వేడిని తట్టుకోవడానికి జీవవైవిధ్యాన్ని కాపాడటానికి, మరియు సామరస్యపూర్వక జీవనం కోసం



పర్యావరణ వ్యవస్థలను సమతుల్యం చేయడానికి పటిష్టమైన అటవీకరణ పద్ధతులపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ హేమ, సిబ్బంది మరియువిద్యార్థులు చేపట్టిన హరిత కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ వెంకట రత్నం, శ్రీమతి వీణా స్పందన, శ్రీనివాస్, జిజిఎన్‌సి విద్యార్థి నాయకురాళ్లు చరిత, శ్రవంతి మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫోటోలకు దీటుగా సచివాలయం లో సర్పంచ్ ఫోటోలు








**భీమవరం జూన్ 05 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

భీమవరంమండలం,తొందూరుగ్రామసచివాలయం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యుల ఫోటోలతో సమానంగా సర్పంచ్ ఫోటోలను ప్రదర్శించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాల్సిన ఫోటోల విషయంలో నిర్దిష్ట నిబంధనలు ఉన్నప్పటికీ, సర్పంచ్ ఫోటోలను కూడా అదే స్థాయిలో ఏర్పాటు చేయడంపై పలువురు గ్రామస్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సేవల కోసం ఏర్పాటు చేసిన సచివాలయంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫోటోలు ఉండాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ కలవడంతో ఈ ధోరణి కొనసాగుతుందని కొందరు స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫోటోలపై అధికారులువివరణఇవ్వాలని,ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ కథనంపై పూర్తి వివరాలు మరొక జనసముద్రం న్యూస్ లో

# మురుగు నీటితో అస్తవ్యస్తంగా బండారగూడెం.. పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్

**బాపులపాడు, జూన్ 05: జన సముద్రం న్యూస్**

బాపులపాడు మండలం, బండారగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడం, ఉన్నవి కూడా పూడికతీతకు నోచుకోకపోవడంతో మురుగునీరంతా ప్రధాన రహదారులపైకి వచ్చి చేరుతోంది. గ్రామ ప్రధాన కూడళ్లలో మురుగునీరు నిలిచిపోవడంతో రాకపోకలకుప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.

వర్షాకాలం ప్రారంభం కాకముందే గ్రామంలోని పరిస్థితి ఇలా ఉంటే, వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

రోడ్లన్నీ మురుగునీటి మయంగా మారడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నడక సాగించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. నిలిచిన మురుగునీటి వల్ల దోమలు పెరిగి, అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికే దుర్వాసనతో స్థానిక నివాసితులు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు





ఎదుర్కొంటున్నారు.

గత కొంతకాలంగా గ్రామస్తులు, ప్రజా సంఘాలు అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా, ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంచాయతీ పాలన పూర్తిగా నిర్లక్ష్యంగా సాగుతోందని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు.

ఈ సమస్యపై జరిగిన గ్రామస్తుల ఆందోళనలో సిపిఎం పార్టీ నాయకులు బర్రె లెనిన్ పాల్గొని సంఘీభావం తెలిపారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు కనీస అవసరాల కోసం అల్లాడుతుంటే అధికారులు కళ్లు మూసుకుని కూర్చోవడం దుర్మార్గమని, మురుగునీటి సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వెంటనే అధికారులు స్పందించి, బండారగూడెంలో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, శాశ్వత ప్రాతిపదికన కొత్త కాలువలను నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026ను ఘనంగా నిర్వహిద్దాం

- జిల్లాలో యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- ఈ నెల 7న స్వర్ణాల చెరువు, 8న మైపాడు బీచ్‌లో యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర-2026 వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, జూన్ 5: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఈ నెల 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా చేపట్టనున్న యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సూచించారు.

శుక్రవారం సాయంత్రం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో యోగాంధ్ర-2026 కార్యక్రమాల నిర్వహణ, ఏర్పాట్లు, రిజిస్ట్రేషన్లు, ప్రజల భాగస్వామ్యంపై జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగాను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర-2026కార్యక్రమాలనునిర్వహిస్తోందన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆనందాన్ని అందించే యోగాను ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం చేయాలనే ఉద్దేశంతో విస్తృత కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు.

జూన్ 21న నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి ప్రధాన యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి ముందుగా జిల్లాలోని పలు ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

జూన్ 7న స్వర్ణాల చెరువు, జూన్ 8న మైపాడు బీచ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా కార్యక్రమాలు, జూన్ 16న రామతీర్థం బీచ్, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జూన్ 7 నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో విద్యాశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డులో యోగా బృందాలను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని ఆదేశించారు.

జిల్లాలోని మాస్టర్ ట్రైనర్లు, శిక్షకులు, విద్యార్థులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు పెద్ద సంఖ్యలో యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

యోగాంధ్ర 2026 వెబ్‌సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు పూర్తి సహకారం అందించాలని తెలిపారు.

జిల్లా స్థాయిలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించాలని, అన్ని శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.

యోగాంధ్ర-2026 కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో యోగాంధ్ర-2026 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ నాగరాజు కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఆయుష్ వైద్యులు శ్రీనివాసరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలు నాటిన మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు

**మొగల్తూరు జూన్ 5 జన సముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, అలాగే కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఆదేశాల మేరకు శుక్రవారం మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు కొల్లాటి చెన్నకేశవరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నాయకత్వం వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పులపర్తి రమేష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బొరుసు శివ, కోపనాతి పెద్దరాజు, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దాసరి సాంబశివరావు, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు లక్కు నాగదానయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని నాయకులు సూచించారు.





# ప్రకృతిని కట్టాడుకోవటం మన అందరి బాధ్యత పంచాయతీ ప్రత్యేక అధికారి త్రిశూలపాణి

**మొగల్తూరు జూన్ 05 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మొగల్తూరు గ్రామ ప్రత్యేక అధికారి, మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొగల్తూరు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పరిశుభ్రత కేంద్రము ఆవరణలో మొక్కలు నాటి అనంతరం మీడియా తో మాట్లాడారు. నాటిన మొక్కలను ప్రతి రోజు నీరు పోసి జాగ్రత్తగా పెరిగేలా చూడాలని ఆయన పంచాయతీ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బొండాడ పరమానందరావు, ఉపాధి హామీ




పథకం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ సిబ్బంది గుడాల వెంకటేశ్వరరావు, మరియు గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసిరెడ్డి సీతాదేవి 'మట్టిమనిషి' నవల నాటక ప్రదర్శన

**నెల్లూరు, జూన్ 6: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రముఖ రచయిత్రి డా. వాసిరెడ్డి సీతాదేవి రచించిన ప్రసిద్ధ నవల 'మట్టిమనిషి' ఆధారంగా రూపొందించిన నాటకాన్ని ఈ నెల 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5.45 గంటలకు నెల్లూరులోని కస్తూరిబా కళాక్షేత్రంలో ఘనంగా ప్రదర్శించనున్నారు.

ఈ నాటక ప్రదర్శనను ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు మరియు నాటక నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ చిరసాని సదా కోటిరెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు.

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రధాన కార్యదర్శి, ప్రముఖ నాటక రచయిత శ్రీ వల్లూరు శివప్రసాద్ ఈ నవలను నాటక రూపంలోకి మలచగా, ప్రముఖ దర్శకుడు శ్రీ ఎస్.ఎం. బాషా దర్శకత్వం వహించారు.

**నాటక విశిష్టత**

తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్యత పొందిన రచనల్లో 'మట్టిమనిషి' ఒకటి. "మాస్టర్ పీసెస్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్"లో చోటు దక్కించుకున్న ఈ నవల, మట్టికీ మనిషికీ మధ్య ఉన్న అనుబంధాన్ని, భూమిని వ్యాపార వస్తువుగా మార్చిన సమాజపు పరిణామాలను హృద్యంగా ఆవిష్కరిస్తుంది. రైతు జీవన విలువలను ప్రతిబింబించే ఈ నాటకం నేటి సమాజానికి ఆలోచనాత్మక సందేశాన్ని అందిస్తుంది.

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది నటీనటులు, సాంకేతిక నిపుణులతో మూడున్నర గంటల నిడివి గల ఈ నాటకం రూపొందించబడింది. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, తెనాలి, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడ తదితర నగరాల్లో విజయవంతంగా ప్రదర్శితమై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.

ఈ నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం నెల్లూరు జిల్లా శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మిత్ర క్రియేషన్స్, హైదరాబాద్ ప్రదర్శిస్తోంది.

స్థానిక కళా, సాహిత్య సంస్థలు, నాటకాభిమానులు ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు నాటక రచయిత,వల్లూరు శివప్రసాద్ మరియు నిర్వహణ కమిటీ కన్వీనర్, చిరసాని సదా కోటిరెడ్డి తెలిపారు.

నెల్లూరులో జరగనున్న ఈ ప్రతిష్టాత్మక 'మట్టిమనిషి' నాటక ప్రదర్శనకు నాటకాభిమానులు, సాహితీ ప్రియులు, ప్రజలు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు శ్రీ చక్ర సిమెంట్ ఫ్యామిలీ భారీగా మొక్కలు నాటారు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 05**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ చక్ర సిమెంట్ ప్లాంట్ వద్ద స్వచ్ఛంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. కార్యక్రమం ప్లాంట్ ఇంచార్జి వి. రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కారంపూడి శివారులో ఉన్న ప్లాంట్ పరిసర ప్రాంతాలు, శ్రీ నరసింహపురి కాలనీ మరియు ఆ కాలనీ పరిసర ప్రాంతాలలో జులుసు తరహాలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఇంచార్జి వి. రాజేంద్ర ప్రసాద్ , సంస్థలోని అన్ని విభాగాల అధిపతులు మరియు శ్రీ చక్ర సిమెంట్ ఫ్యామిలీ మెంబర్స్ గ్రామస్థులు మరియు స్థానికులు పాల్గొని ఉద్వేగభరితంగా పాల్గొన్నారు.

భాగస్వామ్యవంతమైన అవసరాల మేరకు అవసరమైన చెట్లు, ఫాలో-అప్ జాగ్రత్తలపై వివరాలిచ్చి, మొక్కల సంరక్షణకు బాధ్యతలు పంచారు.




ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై సంస్థైన శ్రద్ధను మరియు స్థానిక కమ్యూనిటీతో కలిసి గ్రీన్ ఇనిషియేటివ్స్‌ను ముందుకు తీసుకెళ్తున్న ప్రతిబద్ధతను తెలియజేసింది. పాల్గొనినవారందరికీ ప్లాంట్ ఇంచార్జి వి. రాజేంద్ర ప్రసాద్ ధన్యవాదాలు తెలిపా రు మరియు మొక్కల పెంపుపై భవిష్యత్తులో కూడా ఇలానారవిలాస కార్యక్రమాలు కొనసాగిస్తామనే భావాన్ని వ్యక్తపర్చా

# భూమిలేని పేదల హక్కుల కోసం పలివెల పాదయాత్ర



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 05/ జనసముద్రం న్యూస్ :**

భూమిలేని పేదల సమస్యల పరిష్కారం, నివాస హక్కుల కోసం ఈ నెల 7వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పలవెల వీరబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సీతానగరం మండలంలోని ఘంటా గణేష్‌రావు ఆసుపత్రి వద్ద ప్రారంభమయ్యే ఈ యాత్ర, సెంటర్‌లోని పార్టీ కార్యాలయం వరకు కొనసాగుతుందని, భూమిలేని నిరుపేదల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు తెలిపారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యాత్ర అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై చర్చా సభ నిర్వహించనున్నట్లు వీరబాబు తెలిపారు.

# మైలవరం లీలావతిలో స్కూల్లో పర్యావరణం పరిరక్షణ మన బాధ్యత అంటున్న ఉడత లక్ష్మీనారాయణ.

**మైలవరం,జూన్ 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని స్థానిక లీలావతి స్కూల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం చేపట్టారు మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ పరిరక్షణ మన వంతు సహాయంగా మొక్కలను పెంచాలని స్థానిక లీలావతి గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడత లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు రోజురోజుకీ పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ మరియు తెలియనియో ప్రభావాలు వాతావరణానికి ఇబ్బంది కలగజేయకుండా ఉండటానికి తెలివిగా చెట్లు నాటాలి పెట్రోలు ఉత్పత్తుల ద్వారా నడిపే వాహనాలను తగ్గించాలని నేటి పరిస్థితుల్లో సైకిల్ వాహనం చాలా శ్రేష్ఠమైనదని తెలిపారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సమస్త కార్యదర్శి జన జనం రాధాకుమారి మరియు ప్రధానోపాధ్యాయుడు మరియు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# రామవరపాడు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు

విజయవాడ రూరల్; జూన్ 05 జన సముద్రం న్యూస్

విజయవాడ రూరల్ ప్రాజెక్టు పరిధిలోని రామవరపాడు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కిషోరీ బాలబాలికలకు మత్తు పదార్థాల అనర్థాలు, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ బ్రహ్మయ్య గారు మాట్లాడుతూ పొగాకు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల కాలేయం, గుండె, మెదడు మరియు ఊపిరితిత్తులు దెబ్బతినకుండా ఆరోగ్యంగా ఉంటాయని, ఎక్కువ ఆయుష్షు లభిస్తుందని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండేవారిలో క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు చాలా వరకు తగ్గుతుందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే మంచి నిద్ర పడుతుందని, తద్వారా శరీరం సహజమైన శక్తిని పుంజుకుని రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. డ్రగ్స్, మద్యం వంటివి తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినట్లు అనిపించినా ఆ తర్వాత తీవ్రమైన డిప్రెషన్, యాంగ్జైటీకి దారి తీస్తాయని, వాటిని వదిలేస్తే ఒత్తిడి, ఆందోళనల నుండి విముక్తి లభించి మానసిక స్థిరత్వం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత అద్భుతంగా పెరుగుతాయని అన్నారు.





వ్యసనాల వల్ల కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు వస్తాయని, వాటికి దూరంగా ఉంటే భార్యాపిల్లలు,తల్లిదండ్రులతో బంధాలు బలపడటమే కాకుండా సమాజంలో గౌరవం పెరుగుతుందని బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఇంట్లో పెద్దలు వ్యసనాలకు దూరంగా ఉంటే పిల్లలు కూడా మంచి అలవాట్లతో, ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరుగుతారని హితవు పలికారు. మద్యం, డ్రగ్స్ కోసం చేసే ఖర్చంతా వృధా ప్రయాస అని, ఆ డబ్బును పొదుపు చేయడం ద్వారా కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు మరియు మంచి భవిష్యత్తుకు ఉపయోగపడి, సంపాదన చేతిలో నిలుస్తుందని చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఇప్పటికే వ్యసనాలకు తీవ్రంగా బానిసలై ఉండి, వాటిని వదిలించుకోవాలనుకుంటే ఒక్కసారిగా ఆపేయడం వల్ల కొన్ని శారీరక ఇబ్బందులు రావచ్చు కాబట్టి వైద్యుల లేదా డీ-అడిక్షన్ సెంటర్ల సలహా తీసుకోవడం చాలా సురక్షితమైన మార్గమని సూచించారు. వ్యసనాలు లేని జీవితమే అసలైన ఆనందానికి బాటలు వేస్తుందని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

అనంతరం అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణమని, దానిని భావితరాలకు భద్రంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రకృతి స్ఫూర్తితో.. వాతావరణ సమతుల్యత కోసం, మన భవిష్యత్తు కోసం మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా విసర్జించడం ద్వారా పుడమి తల్లిని మనం కాపాడుకున్న వారము అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియాలోని కిషోరీ బాలబాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మరియు తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి

రామాపురం, జనసముద్రం న్యూస్ జూన్ 05



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దిరేవుల రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం అంటే మనల్ని మనమే కాపాడుకోవడమేనని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కేవలం ప్రభుత్వాలే కాకుండా ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం, అటవీ నరికివేతను నివారించడం, నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భూమిని రక్షించవచ్చని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం, తడి-పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, జల వనరులను పరిరక్షించడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత వాతావరణం, స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీటిని అందించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ, బీసీ నాయకుడు గంప సుబ్బరాయుడు సచివాలయ అధికారులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ






తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 05/జనసముద్రం న్యూస్ :

స్థానిక మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలను నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని పంచాయతీ లలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు పంచాయతీకి 20 మొక్కలు చొప్పున నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, ఉపాధి సిబ్బంది, ఉపాధి శ్రామికులు పాల్గొనడం జరిగినది.

సీతానగరం డిగ్రీ కళాశాలలో : స్థానిక డిగ్రీ కళాశాల నందుప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డివిఎన్ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హారే రామకృష్ణ, సురేష్ చంద్ర, జానీ మణికుమార్, శివ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 17 నుండి 27 వరకు జరుగనున్న ఉచిత ధార్మిక పరిష్కారాల శిబిరం పాల్గొననున్న శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణ శాస్త్రి గారి శిష్య బృందం



జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 5 ;

ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల మానవులు ఎన్నో రకాల శారీరక, మానసిక అనారోగ్యాలతోఆర్థికఇబ్బందులతోబాధపడుతున్నార ని మనకు తెలిసిందే. మరి ఈ సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారాలను అందిస్తుంది శ్రీ ధాత్రే నమః ట్రస్ట్. దివంగత ప్రముఖ విద్యావేత్త, వై.ఆర్.యస్ హైస్కూల్ (పల్నాడు జిల్లా, రెంటచింతల (గ్రామం) హెడ్మాస్టర్ కీ.శే. శ్రీ నాగభూషణ శాస్త్రి ఆశయాల స్ఫూర్తితో, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ సహకారంతో జూన్ 15 నుండి 27 వ తారీఖు వరకు ఉచిత ధార్మిక పరిష్కారాల శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

నాగభూషణ శాస్త్రి కుమారుడు మరియు బ్రహ్మచారి అయిన డాక్టర్ బ్రహ్మశ్రీ కంభంపాటి చెన్నకేశవ శాస్త్రి సుదీర్ఘకాలం పాటు వేదాధ్యయనము, చేశారు. వేదమంత్రాలలో నిగూఢంగా నిక్షిప్తమై ఉన్న విషయాల ద్వారా మానవాళి ఎదుర్కొంటున్న అనేక రకాల రుగ్మతలకు వైదిక ధార్మిక పద్ధతులలో అద్భుతమైన పరిష్కారాలను ఆయన కనుగొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 80 రకాల రుగ్మతలకు ఉచితంగా ధార్మిక పరిష్కారాలు చూపించబడతాయి.

**ముఖ్యమైన వివరాలు**

తేదీలు: జూన్ 15 (సోమవారం) నుండి జూన్ 27 (శనివారం) వరకు.

స్థలం: శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, పాలువాయి జంక్షన్.

శిబిరం సమయం : ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు.

గమనిక - పేర్ల నమోదు

శిబిరం ప్రారంభ రోజైన 15-06-2026 (సోమవారం) ఉదయం 9:00 గంటలకు ప్రారంభోత్సవంమరియు పేర్ల నమోదు కార్యక్రమం ఉంటుంది. కావున లబ్ధిదారులు మొదటి రోజే తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత రోజుల నుండి ఉదయం 8 గంటలకే శిబిరం ప్రారంభమవుతుంది.

గ్రామ ప్రజలకు నిర్వాహకుల పిలుపు: ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతున్న సేవా శిబిరం. కావున పాలువాయి జంక్షన్ మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మీకున్న దీర్ఘకాలిక రుగ్మతల బాధల నుండి విముక్తి పొందాలని శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు శ్రీ నాగభూషణశాస్త్రి శిష్య బృందం భక్తితో ప్రజలను కోరుతోంది. మరిన్ని వివరాలకు.. శ్రీ ధాత్రే నమః ట్రస్ట్ మరియు నాగభూషణశాస్త్రి శిష్య బృందం, పాలువాయి జంక్షన్. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్.. యర్రెద్దు ప్రసాద రెడ్డి - 90144 10447, గుండా రామమూర్తి - 99891 57109.

# "మన డబ్బు - మన లెక్కలు" యాప్‌పై కల్పనాయుని చెరువులో అవగాహన




రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 5

డ్వాక్రా గ్రూపుల లావాదేవీల్లో కొందరు వ్యక్తులు చేసే అవకతవకలకు చెక్ పెట్టేందుకు, మహిళలు ఆర్థికంగా మోసపోకుండా ఉండేందుకు మన ప్రభుత్వం ఒక అద్భుతమైన మార్గాన్ని తీసుకువచ్చింది. అదే "మన డబ్బు మన లెక్కలు" యాప్! ఈ యాప్ గురించి కల్పన చెరువులో డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు

కొంతమంది మహిళలు తాము కట్టిన డబ్బు ఎంత, గ్రూపులో జరిగిన పొదుపు ఎంత అనే వివరాలు సరిగ్గా తెలియక ఇబ్బందులు పడుతున్న తరుణంలో... గ్రూప్‌కు సంబంధించిన ప్రతి పైసా సమాచారాన్ని ఎవరిని అడగకుండా, నేరుగా తమ సొంత మొబైల్ ఫోన్లలోనే చూసుకునేలా ఈ యాప్‌ను రూపొందించడం జరిగింది. అని అధికారులు వివరించారు

# ఐ టి సి ఆద్వర్యం లో గణంగా పర్యావరణ దినోత్సవం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే05,








ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం ఐ టి సి మరియు బైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో అమ్మపాలెం గ్రామంలో గణంగా పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఐ టి సి - బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో బాగంగా రూ. 7.50 లక్షల తో బండి నారాయణ చెరువు గట్టు పటిష్ఠం పనులను పూర్తి చేయగా పర్యావరణ దినోత్సవం సందర్భంగా టోబాకో బోర్డు రీజనల్ మేనేజర్ జె . సురేంద్ర కుమార్ మరియు ఐ టి సి జనరల్ మేనేజర్ ఎం . కోట్రేషి ఆద్వర్యంలో ప్రారంబోస్తవం చేయడం జరిగునది. తదుపరి మొక్కలు నాటడం తోపాటు పర్యావరణం ర క్ష ణ ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ సందర్బంగా టోబాకో బోర్డు రీజనల్ మేనేజర్ జె . సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ఐ టి సి ఆద్వర్యం లో ఇలాంటి చక్కని కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రజలకు , రైతులకు మరియు యువత మరియు మహిళల కోసం కూడా ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ శుభ సందర్భంగా మహిళలు అనేకమంది ఈ పర్యావరణ దినోస్తవం లో పాల్గొనడం హర్షించదగినదని అన్నారు. ముక్యంగా మహిళలు పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను తయారీ చేయడం ద్వారా ఉపాది అవకాశాలను మెరుగు పరుచుకోవాలని అన్నారు.

అ శీ ధు కోసం ఐ టి సి అంధించే శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోయవాలి అన్నారు. ఐ టి సి మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్ జోషి మాట్లాడుతూ ఐ టి సి అందించే వివిద అభివృద్ధి కార్యక్రమంలో రైతులందరు భాగస్వాములై అభివృద్ధి పథంలో నడవాలని అదేవిదంగా పర్యావరనాన్ని రక్షించాలని అన్నారు. అలాగే ఇంటి లో ఘన వ్యర్థాలను తడి , పొడి చెత్త గా వేరు చేసి పారి శు ద్య సిబ్బంది కి అందించడశీ ద్వారా పరిసరాలను రక్షించు కోవచ్చని అన్నారు.

ఐ టి సి జనరల్ మేనేజర్ ఎం . కోట్రేషి మాట్లాడుతూ ఐ టి సి చేసే అభివృద్ధి పనుల్లో రైతులు , మహిళలు పా లుపంచు కోవాలని అపుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందని అన్నరు. ఆలాగే పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ పద్దతులను పాటించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడశీ ద్వారా పర్యావరణా న్ని రక్షించుకోవచ్చని అన్నారు.

కన్నాపురం ఎం పి టి సి బాబ్జీ మరియు కాకర్ల శేషు గారులు మాట్లాడుతూ ఐ టి సి ఆద్వర్యం లో వివిద పాటశాలలకు బెంచీ లు , నీరు, పారిశుధ్యశీ వంటి వసతి సౌకర్యాలను కలిపించడం తో పాటు , రైతులకోసం చెరువులను అభివృద్ధి చేయడం తో పాటు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని చెప్పారు. బైఫ్ సంస్థ సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ స్. హరి ప్రసాద్ మాట్లాడుతూ ఐ టి సి నిధుల సహకారం తో ఇప్పటి వరకు 504 నీటి సంరక్షణ కట్టడాలను అభివృద్ధి చేయడం జరిగినదని తద్వారా 20,194 ఎకరాల ఆయకట్టు ప్రాంతం ఈ నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా ప్రయోజనం పొందింది. 10,846 ఎకరాల భూమి మట్టి కోత (Erosion) నుండి రక్షించబడింది. 12.6 లక్షల ఘన మీటర్ల (1.26 Million CuM) నీటి నిల్వ సామర్థ్యం సృష్టించబడింది., 152 మంది రైతు క్షేత్ర పాఠశాలలు ఏర్పాటు చేయడం తో పాటు , అధునాతన వ్యాసాయ పద్దతులపై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 56,182 ఎకరాల్లో సుస్థిర వ్యవసాయ పద్ధతులు అమలు చేయబడ్డాయి, 20,194 ఎకరాల ఆయకట్టు ప్రాంతం ఈ నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా ప్రయోజనం పొందింది అని తెలిపారు.

ఈ కార్యక్రమానికి టోబాకో బోర్డు మేనేజర్ శివ ప్రసాద్, కొయ్యలగూడెం ఐ టి సి ఏరియా మేనేజర్ బసవరాజ్ పాటిల్, సూపర్ వైసర్ దుర్గారావు, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, బైఫ్ సంస్థ సిబ్బంది ప్లాంటేషన్ ఆఫీసర్ మంగరాజు, కళ్యాణ్, వీరేంద్ర, వీరబాబు , నరేష్, నాగరాజు, రవి , మారుతి తధితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎం నాయకులు ధర్నా




మొగల్తూరు జూన్ 5 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని మొగల్తూరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలగం శెట్టిసత్యనారాయణ ఎడ్ల చిట్టిబాబు మాట్లాడారు. దేశంలోనే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ ధరలు తగ్గించ పోవడం దారుణం అని అన్నారు. ప్రపంచ దేశాల్లోయుద్ధం షాకుతో నెలలోనే మూడుసార్లు పెట్రోలు డీజిల్ధరల అధికంగా పెంచడం దారుణమని విమర్శించారు. మరియు ఉభయ గోదావరి జిల్లాల్లో కారు చౌకగా దొరికే కృష్ణ బేసిన్ లో గ్యాస్ను మన రాష్ట్రానికి సంబంధం లేకుండా నేరుగా గుజరాత్ తరలించడం ఆపాలని అన్నారు కృష్ణ బేసిన్ గ్యాస్ ను స్థానిక రాష్ట్రానికి 50 శాతం కేటాయించి మిగిలిన దానిని ఇతర రాష్ట్రాలకి ఇవ్వాలని అన్నారు స్థానిక రాష్ట్రానికి 50% గ్యాస్ కేటాయించినట్లయితే కేవలం 200 రూపాయలకే సిలిండర్ను సరఫరా చేయొచ్చని అన్నారు రాబోయే కాలంలో కృష్ణ గ్యాస్ బేసిన్ కొరకు పోరాటాలు కుదురుకొని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు చిలకలపూడి నాగేశ్వరరావు అడ్డాలు ఏడుకొండలు సీత తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,జూన్ 06,2026

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధి శ్రామికుడు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 05/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక పురుషోత్తపట్నం నందు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ శ్రామికుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మన్యం అప్పారావు (75) ఉపాధి పని నిర్వహించుకుని రెండో ఫోటో తీసుకునే నిమిత్తం రోడ్డు దాటుతున్న సమయంలో మృతుడు సైకిల్ పై ప్రయాణిస్తుండగా ట్రాక్టర్ వచ్చి ఢీ కొట్టడంతో అప్పారావు అక్కడికక్కడే మృతి చెందాడు.
సదరు విషయం పై మనవాడు దేవి ప్రసాద్ ఇచ్చి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆకుల వీరవెంకట సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.
మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించడం జరిగిందని తెలిపారు.

# ఆనంద ఆశ్రమాన్ని సందర్శించిన శ్రీ పరిపూర్ణ సిద్ధానంద స్వామి



**దొనకొండ జూన్ 5 జన సముద్రం :**
మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఒంగోలు శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ పరిపూర్ణ సిద్ధా నంద స్వామి వారు శుక్రవారం దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో నిత్యము జరిగే పూజా విధానాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భగవద్గీత బోధనలు పిల్లలకు ఉచిత కోలాటం నిత్య అన్నదానాలు గురించి శ్రీ భైరవానంద స్వామి వారిని అడిగి తెలుసుకుంనారు
దొనకొండ ఆనందాశ్రమంలొ ఆధ్యాత్మిక కార్యక్రమాలు విస్తరిస్తూ పోతుందని ఇంత మారుమూల ప్రాంతంలో ఈ యొక్క ఆశ్రమాన్ని నెలకొల్పి ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న భైరవానంద స్వామికి భక్తులు ఆర్థికంగా అండగా ఉండి ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలను ముందుకు నడిపించాలని శ్రీ పరిపూర్ణ సిద్ధానంద స్వామి వారు అన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు శిష్యులు పాల్గొన్నారు వచ్చిన వారందరికీ భైరవానంద స్వామి అన్నదానం చేశారు

# అరవింద్‌కు ప్రతిభా పురస్కారం; గిరిజన హాస్టల్‌లలో రాష్ట్రానికి మూడవ ర్యాంకు




**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జూన్ 05**
మాచర్ల నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ విద్యార్థి బి. అరవింద్‌ను మహిళా సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా సత్కరించారు.
అరవింద్ ఈ సంవత్సరం పాదవి పరీక్షలో మొత్తం 600లో 575 మార్కులు సాధించి, గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్‌లలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకును సాధించినట్లు హాస్టల్ అధికారులకు తెలియజేశారు. విద్యార్థిని శిక్షణ మరియు పాఠశాల సహకారంతో ఈ విజయాన్ని సాధించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.
సత్కార కార్యక్రమంలో ఎస్టీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. రామ్మోహన్ రావు సహా ఇతర సంబంధించిన అధికారులు, స్థానిక నాయకులు, హాస్టల్ అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని అరవింద్‌కు




అభినందనలు తెలిపారు. మంత్రి సంధ్యారాణి ఆమెకు పురస్కారం అందించగా, భవిష్యత్తుకు శుభాకాంక్షలు కూడా తెలియజేశారు

# సాదాసీదాగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం





**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 05/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సాదాసీదాగా నిర్వహించారు. సుమారు మూడు గంటల సమయంలో ప్రారంభం కావలసిన సమావేశం 4:15 నిమిషాలకు ప్రారంభమైంది. కొందరు మండల స్థాయి అధికారులు సమావేశానికి రాని పరిస్థితి. హాజరైన మండల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి వివరాలను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.భారతి, వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో కెవిఎస్ఎస్ఎస్ మూర్తి, ఏవో సుబ్రహ్మణ్యం, డాక్టర్లు భవాని, యేసు రాణి, ఎలక్ట్రికల్ ఏఈ చంద్రమోహన్, పశు వైద్యులు ఫణేంద్ర, ఇతర శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన తెలుగు తమ్ముళ్లు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 5 :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పిలుపు మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని తెలుగు తమ్ముళ్లు సైకిల్స్ తొక్కటం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణాన్ని మనం కాపాడితే... అది మనల్ని కాపాడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ బి ఆర్ సి లో ఘనంగా పర్యావరణ దినోత్సవం

**మైలవరం, జూన్ 5: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలోని స్థానిక ఎల్ బి ఆర్ సి కాలేజీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ఒకే ఒక్క భూమి - ప్రత్యేకమైన - అందమైన గ్రహం కాపాడుకుందాం ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలనియల్.బి.ఆర్.సి.ఈ ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు.
"జూన్ -5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం -2026" సందర్భంగా కళాశాలలో కళాశాల యన్.ఎస్.ఎస్ యూనిట్ వారు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ చెట్లను అడవులను నరకడం వల్ల పచ్చని సమతుల్య వాతావరణం లేకుండా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచి రాబోయే రోజుల్లో ఆకుపచ్చని




పసిడి ఆంధ్రప్రదేశ్ కు కృషి చేయాలని, వాహనాల నుండి వెలువడే కాలుష్యాన్ని, నదీ జలాల, పారిశ్రామిక వాడల నుండి వెలువడే వ్యర్థాలను అరికట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని , మట్టిని సంరక్షించుకోవాలని తెలిపారు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పలు రకాల వృక్షాలను నాటారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ మన భవిష్యత్తును సంరక్షించాలంటే ప్రకృతి పరిరక్షణ ఎంతో అవసరం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలి," అని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ సంబంధితఅవగాహనపెరిగి, వారిలో బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు.
కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణంలో విపరీతంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని రాబోయే రోజుల్లో మానవ మనుగడకు, జీవ రాశులకు పెనుముప్పుని కావున పచ్చదనాన్ని బాగా పెంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని, వ్యర్థ పదార్థాలను, నీటి, వాహన కాలుష్యాన్ని, ధ్వని కాలుష్యాలను నియంత్రించి ఓజోన్ పొర పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపల్ డా.బి.రమేష్ రెడ్డి , మెకానికల్ విభాగాధిపతి డా.యం.బి.ఎస్. శ్రీఖర రెడ్డి ,యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్ , యస్. .ఉమా మహేశ్వర రెడ్డి ,మరియు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పై నిర్వాహకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 5**
లక్కిరెడ్డిపల్లి మండలం పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన సభా భవనం నందు శుక్రవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథక వంట నిర్వాహకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారులు చక్రి నాయక్,వెంకటసుబ్బయ్యఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.- జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో వంట ఏజెన్సీలకు శిక్షణలో భాగంగా
మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నందున డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని
సూచించారు.- గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల విద్యార్థులే అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందున వారికి అందించే భోజనం ఆరోగ్యవంతంగా, పరిశుభ్రంగా, పోషక విలువలతో కూడి ఉండాలని తెలిపారు. వంటగది, వంట పాత్రలు, నీటి వినియోగం, వ్యక్తిగత పరిశు



భ్రత వంటి అంశాల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించడం ద్వారా విద్యార్థుల హాజరు, ఆరోగ్యం మెరుగుపడుతాయని పేర్కొన్నారు.- పాఠశాలల్లో తాజా కూరగాయల వినియోగంపై అవగాహన కల్పించారు. - వంట నిర్వాహకులు తమ పాఠశాలలో వంటగదిని శుభ్రంగా ఉంచుతూ వంట పాత్రలు మరియు కూరగాయలు శుభ్రంగా ఉండాలని, భోజనం రుచిగా శుచిగా ఉండాలని వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ శిక్షణా కార్యక్రమంలో



వంట పోటీలు నిర్వహించడం జరిగింది.- శిక్షణలో భాగంగా ఉత్తమ వంటకాలు తయారు చేసిన ఏజెన్సీలకు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. మరియు స్కూలు క్లస్టర్స్ సముదాయ పాఠశాలల స్థాయిలో కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడమైనది.- కార్యక్రమశీలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సి ఆర్ ఎం టి లు, మండలంలోని అన్ని పాఠశాలల వంట ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 11 మంది డిప్యూటీ తాసిల్దారులకు తాసిల్దారులుగా పదోన్నతి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 5**
అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం ఆడహక్ తాసిల్దారులుగా పనిచేస్తున్న 11 మంది డిప్యూటీ తాసిల్దార్లకు పూర్తిస్థాయి తాసిల్దారులుగా పదోన్నతి కల్పిస్తూ సీసీఎల్ఏ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు డిపార్ట్మెంట్ ప్రమోషన్ కమిటీ ఆమోదంతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి జూన్ 6 నుంచి బదిలీలపై నిషేధం అమల్లోకి రావడంతో వీరికి వెనువెంటనే కొత్త స్థానాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయనున్నారు వీరంతా సొంత జిల్లాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది?

**పదోన్నతి పొందిన వారు**
అగ్రహారం భావాజాన్ (బి కొత్తకోట) పామిలేటి (ములకలచెరువు)తపస్విని (మదనపల్లె) హరికుమార్ (కలెక్టరేట్) క్రాంతి కుమార్(లక్కిరెడ్డిపల్లి) వెంకటేష్ (రామాపురం) తేజస్విని (వాయల్పాడు) అజారుద్దీన్ (రామసముద్రం) రామాంజనేయులు (చిన్నమండెం ) వివిధ రకాల అవినీతి ఆరోపణల రికార్డులు ట్యాంపరింగ్ విధుల్లో నిర్లక్ష్యం పై విచారణలో పెండింగ్లో ఉండడంతో ముగ్గురు అధికారుల పదోన్నతులను సీసీఎల్ఏ నిలిపివేసింది కే కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లి తాసిల్దారుగా పనిచేస్తూ కలెక్టరేట్కు బదిలీ అయిన అవినీతి, రికార్డుల ట్యాంపరింగ్ అధికార దుర్వినియోగం, వంటి ఆరోపణలపై విచారణ పెండింగులో ఉంది వాయల్పాడు పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దారు పై విధుల నిర్లక్ష్యం ప్రజాప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలపై క్రమశిక్షణ చర్యలు కొనసాగుతున్నాయి నందలూరు తాసిల్దారుగా ఉన్న ఈయన ప్రభుత్వ భూములు అసైన్డ్ ఇనాం భూములు రికార్డుల పరిశీలనలో ఔకతవకలకు పాల్పడినట్లు తేలింది ఇప్పటికే ఛార్జ్ మెమో జారీ కాగా విచారణ అయ్యేవరకు ప్రమోషన్ నిలిపివేశారు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## నాగులవరం హైస్కూల్‌లో ఎనేబుల్ ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమం

**అర్ధవీడు, జూన్ 5 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలం నాగులవరం హైస్కూల్‌లో ఎనేబుల్ ఈసీడీ (ఎర్లీ చైల్డ్హుడ్ డెవలప్మెంట్) స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ కే. కుమారి ప్రజ్వల జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నవచేతన" యాప్ ద్వారా చిన్నారుల అభివృద్ధిని పర్యవేక్షించే విధానాన్ని వివరించారు.

పిల్లలతో ప్రేమగా మాట్లాడటం, వారితో కలిసి ఆటలాడటం, సానుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాలు బాలల సమగ్ర వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అలాగే మానవ మేధస్సు అభివృద్ధికి సంబంధించిన తొమ్మిది ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు.






ఐసీడీఎస్ సూపర్వైజర్ డి. రమీజాబీ మాట్లాడుతూ, చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గర్భధారణ దశ నుంచే శిశువు అభ్యాస ప్రక్రియ ప్రారంభమవుతుందని, జీవితంలోని తొలి వెయ్యి రోజులు అత్యంత ముఖ్యమైనవని వివరించారు. మంచి ఆరోగ్యం, తగిన పోషకాహారం, బాల్యారంభ దశలో సరైన సంరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమడగూరు మండల బిజెపి ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమం

**జనసముద్రం న్యూస్,05/06/2026**

అమడగూరు మండలం తుమ్మల గ్రామపంచాయతీ పచివాలయంలో నిర్వహించిన "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కారణంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.



రాబోయే రోజుల్లో ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి జయ చంద్ర రెడ్డి, ఇందుకూరి సురేందర్ రెడ్డి, అమడగూరు మండల అధ్యక్షులు వేమనారాయణ, అమడగూరు బి జె వై ఎమ్ అధ్యక్షుడు హరీష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, మండల ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## శిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూన్ 5 ;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని శిరిగిరిపాడు గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి అనే కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సాయి మేఘన మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క ఇతివృత్తం ప్రకృతి పరిరక్షణ, సుస్థిర జీవనం మరియు భూమి పునరుద్ధరణ అని తెలిపారు.

ఈ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది విజయ, బీజేపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి నాసరయ్య, మాడెబోయిన గురు ప్రసాద్, మల్లికార్జునరావు,గొబ్బూరిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే మనుగడ సాధ్యం

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు
- ఆరోగ్యావర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు

**మొగల్తూరు, జూన్ 5 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఆరోగ్యావర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నరసాపురం మొగల్తూరు లో నిర్వహించిన పలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు.

**ఈ సందర్భంగా నాగిడి రాంబాబు మాట్లాడుతూ,**

పెరుగుతున్న కాలుష్యం, అటవీ నిర్మూలన కారణంగా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న




కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుష్కర కాల పోరాట ఫలితానికి ఇదొక పెద్ద ముందడుగు



**జనసముద్రంన్యూస్, జూన్ 5 ;**

అగ్రిగోల్డ్ అంశంపై ప్రత్యేక కోర్టుకు క్యాబినెట్ ఆమోదం హర్షణియం. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బి.వి చంద్రశేఖరావు శుక్రవారం విజయవాడ దాసరి భవన్ లో ప్రెస్ మీట్ పెట్టి మరొకసారి అధికారుల నిర్లక్ష్యం జరగకుండా చివరి బాధితులకు చివరి పైస ఇచ్చేంతవరకు అధికారులు కృషి చేయాలని కోరడం జరిగింది. మరియు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, వర్ల రామయ్య కి, పి4 ఛైర్మన్ కుటుంబరావు కి, డీజీపీ రవిశంకర్ అయ్యన్నర్ కి మన అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వర రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే మన రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, మండల కమిటీ సభ్యులుకు ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు షరీఫ్, వెంకటేష్, మణికంఠ పాల్గొన్నారు.

## అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి ఎంపీపీ బోరిగోర్ల ఉషారాణి మురళి






**దొనకొండ,జూన్ 05 : జన సముద్రం :**

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోరిగొర్ల ఉషారాణి మురళి మరియు మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో మండలం లోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు సంక్షేమ పథకాల అమలు తాగునీరు విద్యుత్ రహదారులు పారిశుధ్యం విద్య వైద్య సేవలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

పర్యావరణపరిరక్షణఅంశంపైపలువురు వాక్యానించారు. ప్రతి ఒక్కరు చెట్టు నాటాలని తెలిపారు

మండల అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram